జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php

చదవండి... చదివించండి... చందాదారులుగా చేరండి...
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన
న్యూస్ ఈజ్ రైట్
6-2-29/3/12, 3వ అంతస్థు,
దౌలత్ ప్లాజా, లక్డీకాపూల్, హైదరాబాద్ - 004
వివరాలకు సంప్రదించండి : 8886022523

సంపుటి 12 సంచిక 259 విశాఖపట్నం | శనివారం 05 జూన్ 2021 | 8 పేజీలు | వెల : 5.00

# వ్యాక్సినేషన్ పూర్తి బాధ్యత కేంద్రమే తీసుకోవాలి:జగన్

- ఈ విషయంలో సీఎంలంతా ఒక మాట మీదే ఉండాలి
- అన్ని రాష్ట్రాల సీఎంలకు లేఖలు రాసిన ముఖ్యమంత్రి జగన్
- కేంద్రం చేతుల్లో మాత్రమే వ్యాక్సిన్ల
- కొనుగోలుకు అనుమతి ఇచ్చే అధికారం
- దీంతో మా రాష్ట్రం పిలిచిన గ్లోబల్
- టెండర్లకు స్పందన రాలేదు
- మిగతా రాష్ట్రాల టెండర్లదీ ఇదే పరిస్థితి



అమరావతి,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: కోవిడ్–19 కట్టడిలో కీలకమైన వ్యాక్సినేషన్ ప్రక్రియను రాష్ట్రాల సమన్వయంతో పూర్తిగా కేంద్రమే నిర్వహించాలని, ఈ విషయంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒకే మాట మీద నిలబడదామంటూ ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోని పలువురు ముఖ్యమంత్రులకు గురువారం లేఖలు రాశారు.'అంతర్జాతీయ టెండర్ల ద్వారా వ్యాక్సిన్ కొనుగోలు చేసి, రాష్ట్రంలో ఉచితంగా వ్యాక్సిన్ అందిద్దామన్నా, దీనికి అనుమతులు కేంద్రమే ఇవ్వాల్సి ఉండటంతో అంతర్జాతీయ సంస్థలు ముందుకు రావడం లేదు. ఈ పరిస్థితిలో వ్యాక్సినేషన్ బాధ్యత పూర్తిగా కేంద్రమే తీసుకోవాలని అందరం ఏకమై అడుగుదాం' అని ఆ లేఖల్లో పేర్కొన్నారు. దేశంలోని పలువురు ముఖ్యమంత్రులకు ఆయన రాసిన లేఖల్లో భాగంగా.. కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌కు రాసిన లేఖ ఇదీ..

**శ్రీ పినరయి విజయన్ జీ,**


మీరు పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని భావిస్తున్నా. భయంకరమైన కరోనా వైరస్ ఇన్‌ఫెక్షన్ సెకండ్ వేవ్ నుంచి భారతదేశం ఇప్పుడిప్పుడే కోలుకుంటోందన్న ప్రాథమిక సంకేతాలు అందుతున్నాయి. అయినా కోవిడ్ కట్టడి చర్యలను అప్పుడే ఆపివేయలేం. మీ రాష్ట్రంలో బలమైన ఆరోగ్య వ్యవస్థతో తదుపరి ప్రయాణానికి సిద్ధమవుతున్నారని భావిస్తున్నా. కరోనా వైరస్‌ను ఎదుర్కోవడంలో మన పదునైన ఆయుధం వ్యాక్సిన్ మాత్రమే. ఇండియాలో వ్యాక్సినేషన్ ప్రక్రియ ఇంకా వేగవంతం కావాల్సిన అవసరం ఉందని పలువురు నిపుణులు పేర్కొంటున్నారు. వాస్తవిక విషయాలు చూసిన తర్వాత నేను మీకు లేఖ రాస్తున్నా.రాష్ట్రంలోని ప్రజలందరికీ వ్యాక్సిన్ ఉచితంగా ఇవ్వాలన్న లక్ష్యంలో భాగంగా నేరుగా వ్యాక్సిన్ కొనుగోలు చేయడానికి అంతర్జాతీయ **(మిగతా 2లో..)**



## వైద్య విద్యార్థినిపై లైంగిక వేధింపులపై విచారణ జరుపుతాం:ఆళ్ల నాని

అమరావతి,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: వైద్య విద్యార్థినిపై నెల్లూరు జీజీహెచ్ సూపరిండెంట్ లైంగిక వేధింపులపై విచారణ జరుపుతామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఆళ్ల నాని తెలిపారు. సూపరింటెండెంట్ లైంగిక వేధింపుల ఫిర్యాదుపై చర్యలు తీసుకుంటామన్నారు. జరిగిన ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. పూర్తి స్థాయిలో నివేదికను సమర్పించాలని **(మిగతా 2లో..)**

## కారామాష్టారు కన్నుమూత



శ్రీకాకుళం,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: ప్రముఖ కథా రచయిత కాళీపట్నం రామారావు కన్నుమూశారు. జిల్లాలోని ఆయన నివాసంలో ఈరోజు ఉదయం 8:20 గంటలకు రామారావు తుదిశ్వాస విడిచారు. 1924లో శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం మురపాకలో కారా మాష్టారు జన్మించారు. శ్రీకాకుళంలో కథానిలయాన్ని స్థాపించారు. యజ్ఞం, తొమ్మిది కథలకు కేంద్ర సాహిత్య అవార్డు అందుకున్నారు. గౌరవ డాక్టరేట్‌ను కారా మాష్టారు అందుకున్నారు. 1996లో కారా మాస్టారు సాహిత్య అవార్డును అందుకున్నారు. కొంతకాలంగా వయోభారంతో ఇంట్లోనే ఉన్న కారా మాష్టారు ఈరోజు కన్నుమూశారు. రామారావు మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.కారా మాష్టారు మృతిపట్ల డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. తెలుగు సాహిత్యానికి విశేషకృషి చేసిన ' కారా ' చిరస్మరణీయులన్నారు. కథారచనలో ఎందరికో మార్గదర్శిగా నిలిచిన కారా మాష్టారు ఎంతో నిరాడంబరమైన జీవితాన్నిగడిపి, తన జీవితాన్నంతా కథలకు, కథానిలయానికే అంకితం చేశారన్నారు. ఆయన కుటుంబ సభ్యులందరికీ తన ప్రగాఢ సానుభూతిని తెలుపుతున్నానని కృష్ణదాస్ చెప్పారు.

## కమలా హ్యారిస్‌తో ఫోన్ లో చర్చించిన మోదీ



ఢిల్లీ ,జూన్ 4: అమెరికా వైస్ ప్రెసిడెంట్ కమలా హ్యారిస్ తో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఫోన్ లో మాట్లాడారు. కోవిడ్-19టీకాల విషయంలో యుఎస్ అనుసరిస్తున్న "ప్రపంచవ్యాప్తంగా టీకా పంపిణీ వ్యూహంలో భాగంగా, భారతదేశంతో సహా ఇతర దేశాలకు అందుబాటు లోకి తెచ్చేందుకు యుఎస్ దగ్గరున్న ప్రణాళికలను గురించి ప్రధాన మంత్రితో కమలా హ్యారిస్ ఈ సందర్భంగా చర్చించారు.యుఎస్ తీసుకొన్న నిర్ణయానికి, అలాగే యుఎస్ ప్రభుత్వం వైపు నుంచి, వ్యాపారాల నుంచి, యుఎస్ లోని నిర్వాసితుల నుంచి ఇటీవలి కాలం లో భారతదేశానికి అందించిన సహకారానికి హ్యారిస్ కు ప్రధాన మంత్రి కృతజ్ఞతలు తెలిపారు.కరోనా టీకా తయారీ రంగం సహా, యుఎస్ కు, భారతదేశానికి మధ్య సంబంధాలు బలపరచే దిశ లో ప్రస్తుతం సాగుతున్న ప్రయాసల ను గురించి వీరిద్దరూ చర్చించారు. భారతదేశం– అమెరికా **(మిగతా 2లో..)**

## బ్లాక్ ఫంగస్ మందుల కొరతపై ఏం చేస్తున్నారు?: హైకోర్టు




అమరావతి,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: బ్లాక్ ఫంగస్ చికిత్సకు మందుల కొరతపై ఏం చేస్తున్నారని ప్రభుత్వాన్ని హైకోర్టు ప్రశ్నించింది. బ్లాక్ ఫంగస్ చికిత్సకు ముఖ్య అవసరమైన సూది మందు కొరతపై శుక్రవారం ఉదయం హైకోర్టులో విచారణ జరిగింది. కేంద్ర ప్రభుత్వం దాఖలు చేసిన వివరాలపై కోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది. సోమవారం నాటికి పూర్తి వివరాలు అందించాలని ఆదేశాలు **(మిగతా 2లో..)**

# అమెరికా నుంచే వ్యాప్తి.. చైనా సవాల్

### డబ్ల్యూహెచ్ఓ ప్రతినిధులతో దర్యాప్తు చేయించాలి: చైనా



బీజింగ్: కరోనా వ్యాప్తి మొదలైన తర్వాత అమెరికాతో సహా ప్రపంచ వ్యాప్తంగా పలు దేశాలు చైనా నుంచే ఈ వైరస్ వ్యాప్తి మొదలైందని.. డ్రాగన్ కావాలనే ఈ వైరస్‌ను ప్రపంచం మీదకు వదిలిందనే ఆరోపణలు చేశాయి. ఈ క్రమంలో దీనిపై విచారణ చేపట్టేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ వూహాన్‌లో పర్యటించింది. ఈ నేపథ్యంలో తాజాగా డ్రాగన్.. అమెరికాకు సవాల్ చేసింది. వైరస్ అగ్రరాజ్యం నుంచే వ్యాప్తి చెందిందని.. దీనిపై దర్యాప్తు చేయడానికి డబ్ల్యూహెచ్ఓ నిపుణులను అమెరికాకు ఆహ్వానించాలని చైనా సవాలు చేసింది. ఈ సందర్భంగా చైనా విదేశాంగ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి వాంగ్ వెన్బిన్ శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. "అమెరికాలోని ఫోర్ట్ డెట్రిక్ ల్యాబ్‌తో సహా ప్రపంచంలోని వివిధ ప్రదేశాలలో కోవిడ్ ఆవిర్భవించినట్లు అనేక నివేదికలు ఉన్నాయి. వైరస్ విషయంలో మా దేశంపై చేసిన ఆరోపణలు నిజం కాదని నిరూపించడానికి మేం డబ్ల్యూహెచ్ఓ దర్యాప్తును స్వాగతించాం. ఇప్పుడు అమెరికా కూడా చైనా వంటి శాస్త్రీయ, సహకార వైఖరిని అవలంబించాలి. వైరస్ మూలాన్ని గుర్తించడంపై పరిశోధనలు చేయటానికి అమరికా, డబ్ల్యూహెచ్ఓ నిపుణులను తన దేశం ఆహ్వానించగలదని మేము ఆశిస్తున్నాము" అన్నారు. అమెరికా వైద్య నిపుణుడు డాక్టర్ ఆంథోనీ ఫౌసీ చైనాలో 2019 నవంబర్‌లో అనారోగ్యానికి గురైన తొమ్మిది మంది వైద్య రికార్డులను విడుదల చేయాలంటూ చేసిన డిమాండ్‌కు బదులుగా చైనా ఈ వ్యాఖ్యలు చేసింది. వీలైనంత త్వరగా అమెరికా ఈ ఆరోపణలపై దర్యాప్తు చేయించాలని, మహమ్మారిపై మానవజాతి విజయానికి తగిన కృషి చేయాలి అని వెన్బిన్ తెలిపారు. భవిష్యత్తులో ప్రజారోగ్య అత్యవసర పరిస్థితులకు మెరుగ్గా స్పందించాలి అని ఆయన సూచించారు. తొలి కోవిడ్ కేసులు నివేదించడానికి ఒక నెల ముందు 2019 లో వుహాన్‌లోని ఒక చైనీస్ వైరాలజీ ప్రయోగశాలలో9 మంది పరిశోధకులు తీవ్ర అనారోగ్యానికి గురైనట్లు అమెరికా ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు వెల్లడించాయి. ఈ క్రమంలో ఫౌసీ వారి రికార్డులను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.

దేశంలో ఏ సంస్థ కూడా ఇవ్వని అవకాశం మీ కోసం
SNEHA MACS Ltd.
Ph : 040-23233989
"THE SNEHA MUTUALLY AIDED CO-OPERATIVE THRIFT AND CREDIT SOCIETY LIMITED."
Regd. No. TS/DCO/HYD/MACS/2017/314Dt 30th May 2017
SNEHA GROUP OF ORGANISATIONS
SNEHA CLUB 20 YEARS CELEBRATIONS
స్నేహ పెన్షన్ స్కీమ్ లో
చేరండి ఈ సువర్ణావకాశాన్ని సద్వినియోగం చేసుకోండి
01 జనవరి 2021 నుండి
7 సం॥ల పాటు డిపాజిట్ చేసిన వారికి
డబుల్ ఎమౌంట్ ఇవ్వబడును.
సంవత్సరానికి 11% వడ్డీ ఇవ్వబడును
మీ డిపాజిట్ పై లభించే వడ్డీ
రూ. 1,00,000/- రూ. 11,000/-
రూ. 5,00,000/- రూ. 55,000/-
రూ. 10,00,000/- రూ. 1,10,000/-
*షరతులు వర్తిస్తాయి
మీ మనవళ్ళకు మరియు మనవరాళ్ళకు
చదువుకు, పెళ్ళి కోసం కానుకగా
మీ డిపాజిట్ 7 సం॥కే రెట్టింపు (Double)
డాక్టర్ కె. శివ భాగ్యారావు IRS, VRS
ఛైర్మన్
ఎస్. రామకృష్ణ
మాక్స్ ప్రెసిడెంట్
9133312134
రండీ...! త్వర పడండీ...!

# దుర్గంధ పూరితంగా శ్మశాన వాటికలు

**ఎలెక్ట్రిక్ క్రిమెటోరియం ఏర్పాటు చేయండి:డాక్టర్. యం. సురేష్ బాబు, అధక్షులు, ప్రజా సైన్సు వేదిక డిమాండ్**

అనంతపురం,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: మూడు లక్షల యాభై వేల పైగా జనాభా కలిగిన అనంతపురం నగరంలో కోవిడ్ మూలంగా ప్రతి రోజు 20 నుండి 30 మంది మృత్యువాత పడుతున్నారు. సంవత్సరం క్రిందట వారానికి నాలుగు శవాలు వస్తే ఇప్పుడు రోజుకు ఆరు నుండి ఎనిమిది పార్థివ దేహాలు వస్తుండడం తో హిందూ శ్మశాన వాటికలో స్థలం సరిపోక గత నెలలో పూడ్చిన చోటే కొంత మట్టిని తీసి ఒకే గొయ్యిలో ఇద్దరు ముగ్గురిని పెడుతున్నారు. ఐదవ రోడ్డులో ఉన్న బ్రాహ్మణ శ్మశాన వాటిక ఇప్పుడు అందరకి ప్రవేశం కల్పిస్తున్నారు. దహనానికి వచ్చే వారు ఇక్కడకి వస్తున్నారు. ప్రతి రోజు ఐదు నుండి ఆరు పార్థివ దేహాలు వస్తున్నట్లు నిర్వాహకులు చెపుతున్నారు. దహనం చేయడం వలన వచ్చే పొగ వలన చుట్టుప్రక్కల వారు తట్టుకోలేక పోతున్నారు. యాభై సంవత్సరాల క్రిందట ఏర్పాటు చేసిన శ్మశానాలు ఇప్పుడు నగరం నడుమ ఉండడంతో చాల స్థలం దురాక్రమణకు గురైనది. క్రైస్తవుల సమాధుల తోట, ముస్లిం ఖబర్ చుట్టూ చిన్న వ్యాపారాలు చేసుకుంటూ జీవిస్తున్నారు. దురాక్రమణకు గురైన ఇళ్లకు కరెంటు, ఇంటి పన్ను కడుతున్నారు. ఇప్పుడున్న జనాభాకు కనీసం నగరానికి సమీపంలో ఐదు శ్మశాన వాటికలు అవసరం. మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు ఖాళీ స్థలాలను గుర్తించి ఎకో ఫ్రెండ్లి శ్మశాన వాటికలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పది సంవత్సరాల క్రిందట అనంత దేహ దాతల సంస్థ చాల మంది దేహదాతల ను సమీకరించి ప్రభుత్వ వైద్య కళాశాలకు దేహ దాన వీలునామా పత్రాలు సమర్పించినా ప్రయోజనం లేదు. తాము చనిపోయిన తరువాత ఖననం కానీ దహనం కానీ చేయకుండా వైద్య కళాశాలకు తమ పార్థివ దేహాలు ఉపయోగ పడేలా చూడాలని సంస్థ నిర్వాహకులు బి. వి .రాధా కృష్ణ మూర్తి , డాక్టర్ సురేష్ బాబు తెలియ చేశారు. మరణంలో కూడా గౌరవ ప్రదమైన నిష్క్రమణ అందరు కోరుకుంటారు. తక్షణమే ఎలెక్ట్రిక్ క్రిమెటోరియం ఏర్పాటు చేసి నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి. శ్మశానాల్లో విలువైన బంగారు ఆభరణాల కోసం శవాలను వెలికితీసి శవాలను అట్లాగే వదిలి



వెళుతున్న సందర్భాలు చాల ఉన్నాయి. అన్ క్లైమ్డ్ బాడీస్ ఎక్కువగా ఉంటున్నాయి. ముస్లింలకు చెందిన ఖబర్ లో గత నెలలో 150 దాక ఖననాలు జరిగాయంటే, పరిస్థితి ఎంత భీకరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కార్యక్రమంలో వేదిక జిల్లా కార్యదర్శి బి . నాగేంద్ర ప్రసాద్, గౌతమ్ బుద్ధ సొసైటీ ఉపాధ్యక్షులు వి. సురేష్ కుమార్, కార్యదర్శి బి .చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## కరోనా వైరస్ సోకిన రోగుల ప్రాణాల కాపాడుతున్న గుంటూరు జిజిహెచ్ వైద్య సిబ్బందికి

## అభినందనలు:ఏపీ బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు మేకల లక్ష్మణ్ (జాన్ బాబు)



గుంటూరు,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: ప్రాణాలకు తెగించి కరోనా రోగులకు సేవలు అందిస్తూ కరోనా వైరస్ తో పోరాడుతున్న రోగుల ప్రాణాలు రక్షిస్తున్న గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల వైద్యులు మరియు నర్సుల యొక్క ఎనలేని సేవలుకు వైద్య సిబ్బందికి ఆంధ్రప్రదేశ్ భారతీయ జనతా పార్టీ కోనసీమ జోనల్ ఇంచార్జ్ మరియు ఆల్ ఇండియా దలిత్ యాక్షన్ కమిటీ జాతీయ కార్యదర్శి మేకల లక్ష్మణ్ (జాన్ బాబు) అభినందనలు తెలియజేశారు. గత పదిహేను రోజుల నుండి ఆయన తన మేనత్త జి జి హెచ్ గుంటూరులో శ్వాసకోశ సంబంధమైన వ్యాధితో ఊపిరితిత్తులు తీవ్రంగా వ్యాధి బారిన పడి చికిత్స పొందుతున్న నేపథ్యంలో ఆయన కూడా గుంటూరు జిజిహెచ్ కరోనా వార్డ్ లోనే ఉండవలసి వచ్చింది. ఈ సందర్భంగా ఆయన కరోనా వైరస్ సోకిన రోగులకు అందుతున్న వైద్యాన్ని ప్రత్యక్షంగా పరిశీలిస్తున్న నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ కరోనా వైరస్ సోకిన వ్యక్తులకు కుటుంబసభ్యులే దూరంగా వుంటుంటే ప్రాణాలకు తెగించి డాక్టర్లు నర్సులు మరియు పారిశుధ్య కార్మికులు రోగుల ప్రాణాలను కాపాడుతూ ఉత్తమ సేవలు అందిస్తున్నారని అన్నారు. అయితే ప్రజలు కరోనా వైరస్ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఆరోగ్యం తీవ్రస్థాయిలో క్షీణించి ఊపిరితిత్తులు తీవ్ర వ్యాధిబారిన పడి ఆక్సిజన్ అందక ప్రాణాలు కోల్పోయే చివరి సమయంలో హాస్పిటల్ కి వస్తున్నారని ఇలాంటి సమయాల్లో ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ప్రజలు కరోనా వైరస్ పై అవగాహన కలిగి రోగికి కరోనా లక్షణాలు గమనించిన వెంటనే డాక్టర్ని సంప్రదిస్తే కచ్చితంగా ప్రాణాలు కాపాడుకునే అవకాశం ఉంటుందని అన్నారు. భారత ప్రధాని శ్రీ నరేంద్రమోడీ ముందుచూపుతో పీఎం కేర్ ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ ఆసుపత్రులలో పీఎంకేర్ వెంటిలేటర్లు ఏర్పాటు చేయడం వలన నేడు ఎక్కువ మంది ప్రాణాలను కాపాడేందుకు అవకాశం ఉందని అందకు ప్రధాని శ్రీ నరేంద్రమోడీ కి ఉన్న అంకితభావానికి కి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా గుంటూరు జిజిహెచ్ ఉత్తమ వైద్య సేవలు అందించడంలో నిరంతరం పర్యవేక్షిస్తూ సేవలందిస్తున్న సూపరిండెంట్ శ్రీమతి డాక్టర్ ప్రభావతికి ఆర్ ఎం డాక్టర్ సతీష్ కుమార్ కు మిగతా వైద్య సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ ఆస్పత్రికి వెళ్లిన తరుణంలో వైద్య సిబ్బందికి పూర్తిగా సహకరించి వైద్య సేవలు పొందాలని కోరారు.

## ఎస్పీ బాల సుబ్రహ్మణ్యం జయంతికి వాసవీ సేవాదళ్ అన్నదాన కారక్రమం



కందుకూరు జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం జయంతిని పురస్కరించుకుని శుక్రవారం వాసవి సేవాదళ్ పేదలకు ఆహారం పంపిణీ చేసింది. తెలుగు ఉపాధ్యాయులు చిత్తారు వెంకటేశ్వర్లు సహాయ సహకారంతో పేదలకు, యాచకులకు విప్పగుంట రోడ్ లో ఉన్న సంచారజాతుల వారికి ఆహారం పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కోవిడ్ సమయంలో పేద కళాకారుల ఆకలి తీర్చడం కోసం వెళ్ళి మహమ్మారి బారిన పడిన ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం భౌతికంగా మన మధ్యన లేకున్నా, పాట ఉన్నంత వరకు ఆయన మన మధ్యనే జీవించి వుంటాడన్నారు. బాలు జయంతి నాడు పేదలకు భోజనం పంపిణీ చేసే అవకాశం కల్పించిన వాసవి సేవాదళ్ కృత్ణతలు తెలిపారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వాసవి సేవాదళ్ ప్రధాన కార్యదర్శి చక్కా వెంకట కేశవరావు, చలంచర్ల సుబ్బారావు, హెడ్ కానిస్టేబుల్ కోలా చంద్రశేఖర్, ఇస్కాల మధు, ఉపాధ్యాయులు కె. రమణయ్య పాల్గొన్నారు.

## కోవూరులో చెక్ డ్యామ్ కు భూమి పూజ

కందుకూరు,జూన్4(ప్రజాపాలన ప్రతినిధి ):కందుకూరు మండలం కోవూరు గ్రామంలో సుమారు రు 2.71 లక్షల తో 316.8 క్యూసెక్కుల నీటి సామర్థ్యం కలిగిన చెక్ డ్యాంకు శుక్రవారం ఉదయం భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ కార్యనిర్వాహక ఇంజినీర్ లక్ష్మా రెడ్డి పాల్గొని భూమి పూజ చేశారు. డిఇ రవేష్,ఎఇ వెంకటరమణ,తహసీల్దార్ సీతారామయ్య,ఎంపిడివో విజయ శేఖర్, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు కొండూరు వసంతరావు, కోవూరు గ్రామ నాయకులు ప్రజలు, సర్పంచ్ ఆవుల మాధవరావు పాల్గొన్నారు.



## కరోనా కాటుకు బలైన వారి పిల్లలకు పదిలక్షలు ప్రకటించడం అభినందనీయం

**కెవిపిఎస్ ప్రధాన కార్యదర్శి అండ్రా మాల్యాద్రి**

ఒంగోలు, జూన్4(ప్రజాపాలన ప్రతినిది): కరోనా మహమ్మారి వైరస్ వల్ల కుటుంబంలో భార్యాభర్తలు చనిపోతే వారి పిల్లలకు అండగా పది లక్షలు రూపాయలు ప్రకటించడం, అందుకు జీవో ఇవ్వడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి జగ్మోహన్ రెడ్డి కి అభినందనలు తెలియజేస్తున్నామని కులవివక్ష పోరాట సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అండ్రా మాల్యాద్రి సామాజిక మాధ్యమాల్లో శుక్రవారం ప్రకటన విడుదల చేశారు. అదే క్రమంలో కుటుంబ పెద్ద చనిపోయిన వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని కూడా కోరుతున్నామన్నారు. కుటుంబ పెద్ద చనిపోయినా ఇబ్బందులు ఉంటాయి. కరోనా సెకండ్ వేవ్ లో ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారికి పట్టణ ప్రాంతాల్లో ఐసోలేషన్ సెంటర్స్ పెట్టారు. మరలా కరోనా మూడవ వేవ్ వస్తుందని ఈసారి చిన్న పిల్లలకు ఎటాక్ అవుతుందని ప్రకటనలు వస్తున్న నేపథ్యంలో ప్రతి గ్రామంలో ఐసోలేషన్ సెంటర్ పెట్టాలని కోరారు. కరోనా మహమ్మారి వైరస్ ను ఆరోగ్య శ్రీ లో చేర్చడం అభినందనీయం. కరోనా మూడవ వేవ్ జాగ్రత్తలు తీసుకోవడం కోసం ప్రైవేటు ఆసుపత్రులు తప్పని సరిగా ఇప్పటి వరకు ఎంతమంది కరోనా బాధితులకు వైద్యం చేశారు? ఎన్ని బెడ్స్ కేటాయించారు? ఎన్ని బెడ్స్ కేటాయిస్తారు? అనే విషయాలను ప్రజలకు తెలిసేలా నోటీసు బోర్డులు ప్రతి కార్పొరేట్, ప్రైవేటు సూపర్ స్పెషాలిటి ఆసుపత్రిలో పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని , అలా ఉండకుండా ప్రజల దగ్గర డబ్బులు వసూలు చేసే ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు .

## వేగం వద్దు నిదానమే ముద్దు... ప్రమాదాలు జరగ కుండా తగిన జాగ్రత్తలు తీసుకోండి:రూరల్ సీఐ నాగేం ద్రకుమార్

కంచికచర్ల జూన్ 4 ప్రజా పాలన ప్రతినిధి:కంచికచర్ల కెమికల్ ఫ్యాక్టరీ వద్ద కొత్తగా ఏర్పాటు చేసిన ఇసుక స్టాక్ పాయింట్ వద్ద స్టాక్ పాయింట్ సిబ్బంది, నేషనల్ హైవే సిబ్బందితో నందిగామ రూరల్ సీఐ నాగేంద్ర



కుమార్, కంచికచర్ల ఎస్సై రంగనాథ్, చందర్లపాడు ఎ స్ఐ ఏసోబు వారి సిబ్బంది తో కలిసి శుక్రవారం నా డు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రూరల్ సిఐ నాగేంద్రకుమార్ మాట్లాడుతూ కంచికచర్ల కీసర మధ్యలో గల కెమికల్ ఫ్యాక్టరీ వద్ద ఇసుక స్టాక్ పా యింట్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆ స్టాక్ పా యింట్ వద్ద నుంచి టిప్పర్లు లోడ్ చేసుకొని, నేషనల్ హైవే పైకి వచ్చే సమయంలో రోడ్డు ప్రమాదాలు జరు గుతాయనే ఉద్దేశంతో స్టాక్ పాయింట్ వద్ద సిబ్బందికి అవగాహన కల్పించి, టిప్పర్లు రోడ్డు పైకి వచ్చే సమ యంలో తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని అవ గా హన కల్పించామన్నారు. అలాగే నేషనల్ హైవే సిబ్బం ది ఇసుక స్టాక్ పాయింట్ ప్రాంతంలో వాహనదారుల కు అర్థమయ్యే విధంగా బోర్డు లు ఏర్పాటు చేయా ల ని, వీలైతే సిబ్బందిని పురమాయించాలని, రోడ్డు ప్ర మాదాలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని అవగాహన కల్పించడం జరిగిందన్నారు. వాహనదా రులు సైతం అతివేగం ప్రమాదకరం అన్న విషయాన్ని మరువద్దని, ఇంటి వద్ద మీ కోసం మీ కుటుంబ స భ్యులు ఎదురుచూస్తూ ఉంటారనే విషయాన్ని గుర్తె రి గి వాహనాలు నడపాలని, ద్విచక్ర వాహనదారులు త ప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని అన్నారు.

## బ్లాక్ ఫంగస్ మందుల కొరతపై ఏం చేస్తున్నారు?: హైకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

జారీ చేసింది. ఇంజక్షన్ తయారీకి అవసరమైన ముడిసరకు లభ్యత తక్కువగా ఉందని న్యాయవాదులు తెలిపారు. కంపెనీలు ముడిసరకు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాయని వివరణ ఇచ్చారు. 9 లక్షలకు పైగా డోసులు అవసరమైతే కేవలం 2 లక్షల 17 వేలు మాత్రమే సరఫరా చేస్తున్నారన్నారు. రాష్ట్రాల వారిగా కేటాయింపుల వివరాలు ఇవ్వాలని హైకోర్టు సూచించింది. మరోవైపు ఆనందయ్య మందు గురించి విచారణ పూర్తి అయ్యిందని....సోమవారం ఆదేశాలు వెల్లడిస్తామని హైకోర్టు పేర్కొంది.

## వైద్య విద్యార్థినిపై లైంగిక వేధింపులపై విచారణ జరుపుతాం:ఆళ్ల నాని

(మొదటి పేజీ తరువాయి)

ప్రిన్సిపల్ సెక్రటరీని అదేశించామన్నారు. ఘటనపై విచారణ కోసం కమిటీని నియమించి విచారణ జరుపుతామన్నారు. కమిటీ నివేదిక రాగానే బాధ్యులపై తప్పకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## వ్యాక్సినేషన్ పూర్తి బాధ్యత కేంద్రమే తీసుకోవాలి:జగన్

(మొదటి పేజీ తరువాయి)

టెండర్లకు వెళ్లాం. జూన్ 3 సాయంత్రం 5 గంటల వరకు బిడ్లు సమర్పించడానికి గడువు ఇచ్చినా ఒక్కరు కూడా బిడ్లు దాఖలు చేయకపోవడం నిరాశ పరిచింది. వ్యాక్సిన్ కొనుగోళ్లకు సంబంధించి రాష్ట్రాల చేతిలో ఏమీలేదు. వ్యాక్సిన్ల కొనుగోలు ఇప్పుడు కేంద్ర, రాష్ట్రాల మధ్య అంశంగా మారడం, వ్యాక్సిన్ కొనుగోలుకు ఆమోదం తెలిపే అధికారం కేంద్రం చేతిలో ఉండటం ఈ పరిస్థితికి కారణాలుగా కనిపిస్తున్నాయి. దీంతోపాటు వ్యాక్సినేషన్ ప్రక్రియ అనేక సమన్వయ అంశాలతో ముడిపడి ఉంది. కొన్ని రాష్ట్రాలు మాకు తగినంత వ్యాక్సిన్ సరఫరా లేదని భావిస్తున్నాయి. గ్లోబల్ టెండర్లకు వెళుతున్న రాష్ట్రాలకు సరైన స్పందన కూడా రావడం లేదు. వ్యాక్సినేషన్ ప్రక్రియ ఆలస్యం అయ్యే కొద్దీ ప్రజలు భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది. నేను అందరి ముఖ్యమంత్రులను కోరేది ఒక్కటే.. వ్యాక్సినేషన్ బాధ్యతను పూర్తిగా కేంద్రమే చేపట్టాలని ఒకే మాటగా వినిపిద్దాం. ప్రారంభంలో కేంద్రమే వ్యాక్సినేషన్ పూర్తి బాధ్యత తీసుకున్న విషయం మీకు తెలిసిందే. ఆరోగ్య సిబ్బందికి సరైన సమయంలో వ్యాక్సినేషన్ చేయడం మంచి ఫలితాలను ఇచ్చింది. ఫ్రంట్‌లైన్ వర్కర్లు, ఆరోగ్య సిబ్బందికి ముందుగా వ్యాక్సిన్ ఇవ్వాలి అన్న నిర్ణయంతో సరైన సమయంలో వ్యాక్సినేషన్ పూర్తి చేయగలిగాం. తద్వారా కరోనా సెంకడ్ వేవ్ ఉధృతిలో కూడా వారు వైరస్‌తో పోరాడగలిగారు. వ్యాక్సిన్ ఉత్పత్తి, సరఫరాలో అనేక అవరోధాలు ఉండగా, వ్యాక్సిన్ కొనుగోళ్లను అధికంగా రాష్ట్రాలే చేపట్టాలనే నిర్ణయం సమంజసం కాదు. వ్యాక్సిన్ డ్రైవ్‌లో ఉన్న సవాళ్లను గత నెలన్నరగా మనం చూస్తున్నాం. దీనివల్ల రాష్ట్రాలు వైద్య సదుపాయాలు పెంచుకోవడానికి నిధులను వినియోగించుకోకుండా, మళ్లించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఏ విధంగా అయినా వ్యాక్సిన్ సరఫరాను పెంచుకోవడం తక్షణావసరం. రాష్ట్రాల సహకారంతో నడిచే కేంద్రీకృత, సమన్వయ వ్యవస్థ ఉంటే దేశ ప్రజలకు మంచి ఫలితాలు అందుతాయి. ముఖ్యమంత్రులం అంతా ఒకేమాటపై ఉండి ఈ సంక్షోభాన్ని అధిగమిద్దాం. దీనికి మద్దతు ఇవ్వాలని మీకు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సిఐ అశోక్ కుమార్ చేతుల మీదగా మాస్కులు, శానిటైజర్లు పంపిణీ

బాపట్ల, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి : బాపట్ల పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బందికి హైదరాబాద్ కి చెందిన రీడ్స్, స్వచ్ఛంద సంస్థ




100 మందికి మాస్క్ లు సానిటీజర్ లు పట్టణ సీఐ అశోక్ కుమార్ చేతుల మీదుగా సిబ్బందికి పంపిణీ చేయడం జరిగింది. బాపట్ల పట్టణ సి ఐ అశోక్ కుమార్ మాట్లాడుతూ ప్రపంచాన్ని కాబలిస్తున్న కరోనా మహమ్మారిని తరిమి కొట్టడానికి అనేక స్వచ్ఛంద సంస్థలు, ధనవంతులు, ముందుకు రావాలని ప్రజల్లో చైత్యనము తీసుకురావటనికి కృషి చేయాలనీ తన అభిప్రాయాని తెలియపరచారు. ఈ కార్యక్రమం లో 'ఆర్ ఇ ఇ డి యస్' సంస్థ ల సిబ్బంది బాపట్ల పట్టణ సి ఐ అశోక్ కుమార్, మరియు సిబ్బంది పాల్గొన్నారు

## రాష్ట్ర సమాచార కమీషనర్లు ప్రమాణ స్వీకారం

అమరావతి,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమీషన్ కు మరో ఇద్దరు రాష్ట్ర సమాచార కమీషన్ కమిషనర్లుగా నియమితులైన విషయం తెలిసిందే. ఉల్చల హరిప్రసాద్ రెడ్డి,కాకర్ల చెన్నారెడ్డిలు నియయ మితులైనారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదిత్యా నాథ్ దాస్ శుక్రవారం వారితో ప్రమాణం చేయించారు. ఈ మేరకు అమరావతి సచివాలయం మొదటి భవనంలోని సియం సమావేశ మందిరంలో ఆర్టీఐ నూతన కమీషనర్ల ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. తొలుత ఈ కార్యక్రమానికి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.ప్రవీణ్ కుమార్ స్వాగతం పలికి కార్యక్రమాన్ని ప్రారంభించగా సిఎస్ ఆదిత్యానాథ్ దాస్ వారితో ప్రమాణం చేయించి తదుపరి ఇరువురు నూతన కమీషనర్లకు పుష్పగుచ్చాలను అందించి దుశ్శాలువలతో సత్కరించి,ప్రభుత్వం తరుపున ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈసందర్భంగా సిఎస్ ఆదిత్యానాథ్ దాస్ మాట్లాడుతూ రాష్ట్రంలో సమాచార హక్కు చట్టం మరింత పటిష్టవంతంగా అమలు జరిగేలా నూతన కమీషనర్లు తమవంతు కృషి చేయాలని ఆకాంక్షించారు. సమాచార హక్కు చట్టం ప్రజలకు ఒక వరం వంటిదని వారి సమస్యలను సకాలంలో పరిష్కరించడం ద్వారా సమాచార హక్కు చట్టం అమలుపై ప్రజల్లో నమ్మకాన్ని పెంపొందించేందుకు సమాచార కమీషనర్లు అన్ని విధాలా కృషి చేయాల్సిన అవసరం ఉందని సిఎస్ ఆదిత్యానాద్ దాస్ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమీషన్ చీఫ్ ఇన్ఫర్మేషన్ కమీషనర్ పి.రమేశ్ కుమార్,ఇన్ఫర్మేషన్ కమీషనర్లు బివి రమణ కుమార్,కట్టా జనార్దనరావు,ఆర్.శ్రీనివాసరావు, ప్రోటోకాల్ డైరెక్టర్ సుబ్రహ్మణ్యం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నెల్లూరు సూపరింటెండెంట్ లైంగిక వేధింపులపై మహిళా కమిషన్ ఆగ్రహం

నెల్లూరు,జూన్4(ప్రజాపాలన ప్రతినిధి ):నెల్లూరు జిల్లా జిజిహెచ్ సూపరింటెండెంట్ లైంగిక వేధింపుల ఆరోపణలపై తక్షణం సమగ్ర దర్యాప్తు జరపాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ ఆదేశించారు. శుక్రవారం నెల్లూరు జిల్లా కలెక్టర్ తో ఆమె మాట్లాడారు. ఇటువంటి కామాందులను ఉపేక్షించరాదని కోరారు. వైద్య విద్యార్థినుల పట్ల అసభ్య ప్రవర్తనపై బాధితులు వాట్సాప్ నెంబర్ 9394528968కు స్వయంగా సంప్రదించవచ్చని తెలిపారు. కరోనా సమయంలో ప్రత్యక్ష దైవంగా చూస్తున్న వైద్య వృత్తికి మచ్చ తెచ్చే విధంగా నెల్లూరు సూపరింటెండెంట్ వ్యవహరించడం బాధాకరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఇతని తప్పుడు ప్రవర్తనకు మానసికంగా కుంగిపోయిన బాధితులు అందరూ నిర్భయంగా వివరాలు మహిళా కమిషన్ కు వెల్లడించాలని ఇతనిపై ఫిర్యాదు చేసిన బాధితుల వివరాలు గోప్యంగా ఉంచుతామని, అందరూ ధైర్యంగా ఫిర్యాదు చేయాలని, విచారణలో అన్ని విషయాలు వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. ఈ వ్యవహారంపై దర్యాప్తు జరపాలని వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ని కూడా మహిళా కమిషన్ కోరింది.

## యానాది జాతి ఉద్ధారకుడు వెన్నెలకంటి రాఘవయ్య 124వ జయంతి

ఒంగోలు, జూన్(ప్రజాపాలన ప్రతినిధి): యానాదుల ఆశాజ్యోతి స్వర్గీయ వెన్నెలకంటి రాఘవయ్య 124వ జయంతిని శుక్రవారం ఒంగోలులోని జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయంలో జరిపారు. ప్రకాశం జిల్లాలోని గిరిజన సంఘాల ఆధ్వర్యంలో జరిగింది. వెన్నలకంటి రాఘవయ్య జయంతి ని పురస్కరించుకొని యానాది ,ఎరుకుల,సుగాలి గిరిజన జాతుల కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.సదరు కార్యక్రమంనకు యాకసిరి వెంకటేశ్వర్లు,మాజీ పి.ఓ ,ఐటిడి.ఎ ,యానాది అభివృద్ధి ప్రాజెక్ట్ నెల్లూరు , జిల్లా గిరిజన సంక్షేమాధికారి శ్రీమతి ఇ. లలితాబాయి గారు,డాక్టర్ బాలునాయక్,ఇండ్ల సాంబశివరావు, జిల్లాఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ కమిటీ సభ్యులు పొట్లూరి లక్ష్మయ్య,జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయ పర్యవేక్షకులు బి.రాజ సోము మరియు ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ లోని 66 ఆస్పత్రులపై 9.9కోట్లు జరిమానా

ఒంగోలు,జూన్4(ప్రజాపాలన ప్రతినిధి ):రాష్ట్రంలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రైవేట్ ఆసుపత్రులు 66గుర్తించి వాటికి 9.9కోట్ల రూపాయలు జరిమానా విధించినట్లు రాష్ట్ర వైద్యాధికారులు శుక్రవారం వెల్లడించారు. కరోనా చికిత్స, ఆర్థిక సాయం తదితర అంశాలపై సీఎం జగన్మోహన్ రెడ్డి వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు కరోనా పరిస్థితులను ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలోని ఆస్పత్రుల్లో ప్రస్తుతం 7,270 ఆక్సిజన్ పడకలు, 11,708 సాధారణ పడకలు ఖాళీగా ఉన్నాయని ఏపీ వైద్యాధికారులు వెల్లడించారు.రాష్ట్రంలో కొవిడ్‌తో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారులు 93 మంది ఉన్నట్లు గుర్తించామన్నారు. వారిలో 46 మందికి రూ.10లక్షల సహాయం డిపాజిట్ చేసినట్లు వివరించారు. సమీక్షలో సీఎం జగన్ మాట్లాడుతూ,కోవిడ్ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ఏ లోటు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ఇస్తున్న రూ.10లక్షలను వీలైనంత వరకు ఎక్కువ ఆదాయం వచ్చే చోట డిపాజిట్ చేయాలని సీఎం సూచించారు.

## “కారా” మాస్టారు మృతి పట్ల గవర్నర్ సంతాపం

విజయవాడ, జూన్ 04: ప్రముఖ తెలుగు కథా రచయిత, సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత శ్రీ కాళిపట్నం రామారావు మృతి పట్ల శ్రీయుత గవర్నర్ బిశ్వ భూషణ్ హరి చందన్ సంతాపం వ్యక్తం చేశారు. కా.రా మాస్టరుగా పేరొందిన కాళిపట్నం రామారావు శ్రీకాకుళంలో శుక్రవారం కన్నుమూయగా గవర్నర్ విచారం వెలిబుచ్చారు. గవర్నర్ శ్రీ హరిచందన్ మాట్లాడుతూ దివంగత శ్రీ కాళిపట్నం రామారావు తెలుగులో చిన్న కథల రచయితగా ప్రసిద్ధి చెందటమే కాక, ఆయన ప్రతిభకు కొలమానంగా అనేక విశ్వవిద్యాలయాలు గౌరవ డిగ్రీలను ప్రదానం చేసాయని ప్రస్తుతించారు. దివంగత “కారా” కుటుంబ సభ్యులకు గవర్నర్ శ్రీ హరిచందన్ సంతాపం తెలిపారు. ఈ మేరకు రాజ్ భవన్ నుండి ఒక ప్రకటన విడుదల చేశారు.

## 6వ తేదీ ఆదివారం చేపల మార్కెట్లకు 4 గంటలు మాత్రమే అనుమతి

విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి:కరోనా ఉధృతి నేపథ్యంలో మార్కెట్లలో రద్దీని నియంత్రించేందుకు 6వ తేదీ ఆదివారం నగరంలోని చేపల హెూల్‌సేల్ మార్కెట్, రిటైల్ వ్యాపారానికి ఉదయం 6 నుంచి 10 గంటల వరకు మాత్రమే అనుమతి ఇస్తున్నామని వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ రవిచంద్ ప్రకటనలో తెలిపారు.వీఎంసీ కమిషనర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు నగరంలోని చేపల మార్కెట్లు ఆదివారం పరిమితంగా వ్యాపారం చేసుకోవాలని సూచించారు. నగర పాలక సంస్థ కబేళా యథావిధిగా పని చేస్తోందన్నారు. నగరంలో 144 సెక్షన్ అమలులో ఉన్నందున మార్కెట్లు, షాపుల్లో ఐదుగురికి మించి గుమికూడకుండా షాపుల నిర్వాహకులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కోవిడ్ నిబంధనలు పాటించాలని సూచించారు.దూరం దూరంగా ప్రజలు క్రమ పద్ధతిలో కొనుగోలు చేసుకొనేలా మార్కింగ్ ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తూ, బహిరంగ ప్రదేశాలలో చేపల విక్రయాలు నిషేధించుట జరిగిందని, ఎవరైనా నగరపాలక అధికారులు సిబ్బంది యొక్క ఆదేశాలు ఉల్లంఘిస్తే అట్టి వారిపై ఖఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## మునిసిపల్ కార్యాలయంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్

గుడివాడ,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: గుడివాడ మునిసిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశ మందిరంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో దగ్ధం అవుతున్న మందిరమును అగ్నిమాపక సిబ్బంది అదుపు చేసిన సంఘటన శుక్రవారం జరిగింది.మునిసిపల్ కార్యలయం లో రెండవ అంతస్తు లో ఉన్న కౌన్సిల్ హల్ లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగటంతో కార్యలయంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు ఒక్క సారిగా బయటకు పరుగులు పెట్టారు.మంటలు రావటంతో మహిళ ఉద్యోగస్తులు ప్రాణాల్ని అరచేతిలో పెట్టుకుని క్రిందకు పరుగులు పెట్టారు.సమయానికి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను వ్యాపించకుండా అదుపుచేయటంతో ఉద్యోగస్తులు ఊపిరి పీల్చుకున్నారు

## వ్యవసాయ శాఖ మండల స్థాయి సమావేశం:ఏవో.డి.కృష్ణయ్య



బెల్లంకొండ,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో వ్యవసాయ శాఖ సమావేశ మందిరం నందు బెల్లంకొండ మండల వ్యవసాయ శాఖ ముందస్తు ప్రణాళిక మండల స్థాయి సమావేశం శుక్రవారం నాడు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఛైర్ పర్సన్ తురక ఏడుకొండలు అధ్యక్షత వహించడం జరిగింది ఈ సమావేశానికి క్రోసూరు వ్యవసాయ శాఖ సంచాలకులు వి హనుమంత రావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఈ సమావేశంలో చర్చకు వచ్చిన అంశాలు

(1) ఖారిఫ్ 2021 లో సన్న బియ్యం రకాలైన వరి విత్తనాలను సాగు చేయడం గురించి (2) పత్తిలో వచ్చు గులాబి రంగు పురుగు నష్టం బారిన పడకుండా స్వల్పకాలిక పత్తి పంట రకాలు వేయుట లేదా పంటమార్పిడి చేయుట (3) మిరప పంటలో ఆర్ మార్క్ ప్రత్యామ్నాయంగా వైరస్ ను తట్టుకునే రకాలైన యశస్విని. రోమా. జిని. బుల్లెట్. జమున.2222 వంటివి వైరస్ కు రకాలను వేసుకొనుట గురించి చి (4) పచ్చిరొట్ట పైర్లు అయినటువంటి జనుము. జిలగా. పిల్లి పెసరను వేసి భూమిలో సేంద్రీయ పదార్థాన్ని ఇప్పించుట గురించి క్లుప్తంగా వివరించడం జరిగినది ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడిఓ. డీజే. నాయక్. మండల వ్యవసాయ శాఖ అధికారి డి కృష్ణయ్య. డిప్యూటీ తాసిల్దార్. సునీత మత్స్యశాఖ వై పావని. ఏఈఓ మణికంఠ వెటర్నరీ అరుణ. %చీంజూ% వర్క్ ఇన్స్పెక్టర్ ఎస్కే అబ్దుల్ పాల్గొన్నారు.

## కంది పాడు గ్రామం లో ఫ్రైడే- డ్రై డే కార్యక్రమం



బెల్లంకొండ,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని కంది పాడు గ్రామంలో శుక్రవారం నాడు ఫ్రైడే- డ్రై డే కార్యక్రమం సచివాలయ సిబ్బందితో నిర్వహించినట్లు చంద్రాజుపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర విస్తరణ అధికారి శిఖా శాంసన్ తెలిపారు సాంసన్ మాట్లాడుతూ కంది పాడు గ్రామం లో మురుగు కాలువలలో ఉన్న చెత్తా చెదారం మురుగునీరు పారిశుద్ధ కార్మికుల చేత చేయించడం జరిగింది తీయించిన కాలువలలో బ్లీచింగ్ చెల్లించడం జరిగిందన్నారు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని దోమల ద్వారా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు అందరూ కోవిడ్ నిబంధనలు పాటిస్తూ భౌతిక దూరం పాటించాలని బహిరంగ ప్రదేశాలలో మాస్క్ తప్పనిసరిగా ధరించి శానిటైజర్ తో తరచుగా చేతులు శుభ్రపరచుకోవాన్నారు ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త బి. అరుణకుమారి. సిహెచ్ గోపాల్ రెడ్డి. సచివాలయ కార్యదర్శి హరీష ప్రియదర్శిని. వెల్ఫేర్ అసిస్టెంట్ రమేష్ నాయక్. బాలాజీ తదితరులు పాల్గొన్నారు

## రూ. 10 కోట్లతో నిర్మించే రహదారులకు శంకుస్థాపన

**-ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు చేతుల మీదుగా కార్యక్రమం**
**-ఈ రెండు మార్గాల అభివృద్ధితో సులభం కానున్న ప్రయాణం**
**-ఎంపీ, ఎమ్మెల్యే కృషితో ఈ రెండు మార్గాల అభివృద్ధికి నిధులు కేటాయింపులు**



వినుకొండ, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: వినుకొండ మండలంలో సుమారు రూ.10 కోట్ల వ్యయంతో నిర్మించబోతున్న తారు రోడ్లకు నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణ దేవరాయలు, వినుకొండ శాసన సభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు శంకుస్థాపన చేశారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం ఫేస్ – 3 కింద నిధులు కేటాయింపులు జరిగాయి, ఇందుకు ఎంపీ, ఎమ్మెల్యే కృషి ఎంతో ఉంది. వినుకొండ మండలంలోని.. నాగులవరం, అందుగుల కొత్త పాలెం గ్రామాల వద్ద శిలాఫలకాలను ఎంపీ, ఎమ్మెల్యే ఆవిష్కరించారు. చింతల చెరువు నుండి లింగముక్కపల్లి మీదుగా అందుగుల కొత్త పాలెం వరకు మరియు పువ్వాడ నుండి కొత్త గోకనకొండ, పాత గోకనకొండ, నాగులవరం మీదుగా కుందూరు వరకు తారు రోడ్డు, బ్రిడ్జి నిర్మాణం జరగనుంది. ఈ రెండు మార్గాల పనులు త్వరగా పట్టాలెక్కించేందుకు కృషి చేస్తామని ఎంపీ, ఎమ్మెల్యే తెలిపారు. అలాగే వినుకొండ నుండి గుంటూరు వెళ్ళే రహదారి విస్తరణ జరిగేలా చూస్తామని తెలిపారు. ఒక ప్రాంతం అభివృద్ధిలో రోడ్ల పాత్ర ఎంతో ఉంటుందని అన్నారు. రోడ్లు బాగుంటే రైతులు వారి ఉత్పత్తులు రవాణా చేసుకునేందుకు, సకాలంలో వైద్యం పొందేందుకు వీలు కల్గుతుందని అన్నారు. ఈ రెండు మార్గాలతో పాటుగా అధ్వానంగా ఉన్న రోడ్లను వివిధ పథకాల ద్వారా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మాజీ శాసన సభ్యులు మక్కేన మల్లిఖార్జున రావు, వినుకొండ మున్సిపాలిటీ చైర పర్సన్ దస్తగిరి, తదితర ముఖ్యనేతలు, అధికారులు పాల్గొన్నారు.

## పూనురి కృష్ణకుమారి తల్లి వర్ధంతి సందర్భంగా ఇరవై మంది వృద్ధులకు అన్నదానం, చీరలు పంపిణి



నరసరావుపేట,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: గుంటూరు జిల్లా నరసరావుపేట లో శుక్రవారం మధ్యాహ్నం స్థానిక రైల్వేస్టేషన్ సమీపంలోని రాఘవేంద్ర చారిటబుల్ ట్రస్ట్ వారి చే నిర్వహించ బడుతున్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహమునందు పూనురి కృష్ణకుమారి తల్లి రజిని మూడో వర్ధంతి సందర్భంగా ఇరవై మంది వృద్ధులకు ఒకటో పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకర్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగినది. కరోనా లాంటి కష్టకాలంలో వృద్ధులకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం, ఇటువంటి కార్యక్రమంలో నేను పాల్గొనటం సంతోషంగా వుందని సిఐ తెలిపినారు . అనంతరం అన్నదానం కార్యక్రమం చేసారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి మిత్ర మండలి అధ్యక్షులు చేగు వెంకటేశ్వరరావు , కల్పవల్లి సేవ ట్రస్ట్ చైర్మన్ వేల్లంపల్లి కేశవరావు , వాసవి స్కాలర్షిప్ సొసైటీ చైర్మన్ బొగ్గరపు బ్రహ్మానందం, అరవపల్లి మోహనకృష్ణ ప్రభాకర్ , శీరిగిరి సీతారామిరెడ్డి , అల్లుళ్ళు, కూతుర్లు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తాసిల్దార్ గా మైనంపాటి శారద పదవీ బాధ్యతలు స్వీకరణ

పెనుగంచిప్రోలు జూన్ 4 ప్రజా పాలన ప్రతినిధి:మం డల నూతనంగా తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరిం చిన మైనంపాటి శారద వీరు మ చిలీపట్నం కలెక్టర్ ఆఫీస్ నుంచి పెనుగంచిప్రోలు తా సిల్దార్ గా బాధ్య తలు స్వీకరించారు



## దళిత సంఘాల ఐక్యవేదిక డిమాండ్

విశాఖ జిల్లా,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: కరోనా తొ తల్లి తండ్రి చనిపోయిన ఎస్సీ పిల్లల కే కాకుండా ఇద్దరిలో ఒక్కరు చనిపోయిన పిల్లల కు కూడా షెడ్యూల్ కులాల జాతీయ ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ (%చీూఖీణజ%) సహాయం అందించాలని వి ద సం ఐక్యవేదిక కన్వీనర్ డాక్టర్ బూసి వెంకట రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తర్వులు ప్రకారం కరోనా వల్ల తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోయిన పిల్లలకు మాత్రమే %చీూఖీణజ% నుండి ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేయాలని కోరారు అని, కాని ఆర్థిక ఇబ్బందులు తో ఉండే దళిత కుటుంబాలు కుటుంబ పెద్దను కోల్పోతే రోడ్డున పడ తారు కాబట్టి తల్లి దండ్రులలో ఏ ఒక్కరు ఒక్కచనిపోయినా వారి కుటుంబాలకు కూడా %చీూఖీణజ% సహాయం అందించాలని, దరఖాస్తు గడువు పెంచాలని (మెయిల్, వాట్సప్) ఉత్తరం ద్వారా ఎస్సీ కార్పొరేషన్ ఎమ్ డి,గారికి ఇ డి గారికి విజ్ఞప్తి చేశామ న్నారు. అధికారుల నుండి సానుకూల స్పందన లభించిందని జిల్లాలో కుటుంబ పెద్దను కోల్పోయిన ఎస్సీ పిల్లలు మండల అధికారి (ఎమ్ పి డి ఒ) /జోనల్ కమిషనర్ వారికి దరఖాస్తు చేయాలని పత్రికా ప్రకటన ద్వారా వెంకట రావు బాధిత కుటుంబాలకు తెలిపారు. అధికారుల స్పందన కు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి ఆస్తికి శాశ్వత హక్కు.. గ్రామాల్లో పట్టా భూముల రీసర్వేకు శ్రీకారం

విజయవాడ,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: ఏపీ సర్కార్ మరింత సంకల్పంతో ముందుకు సాగుతోంది. ఇందులో భాగంగా ప్రతి ఆస్తికి శాశ్వత హక్కు పత్రం ఇవ్వాలని నిర్ణయించి సర్వే సెటిల్‌మెంట్, లాండ్ రికార్డ్స్ కమిషనర్ సిద్ధార్థజైన్ ఓ ప్రకటనలో విడుదల చేశారు. గత డిసెంబరు 21న రాష్ట్ర వ్యాప్తంగా రీ సర్వే ప్రారంభమైందని, 17,500 గ్రామాలు, 110 పట్టణ ప్రాంతాల్లో రీ సర్వే ద్వారా యాజమాన్య హక్కుల నిర్ధారణ ప్రక్రియ చేపట్టినట్టు తెలిపింది. “వైఎస్సార్ జగనన్న భూ రక్ష– శాశ్వత భూ హక్కు” పథకం ద్వారా ఆధునిక టెక్నాలజీతో ఈ రీసర్వే ప్రక్రియ చేపట్టినట్లు వారు ప్రకటనలో వెల్లడించారు. తొలివిడతగా రెవెన్యూ డివిజన్‌కు ఒక గ్రామం చొప్పున 51 గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు ప్రక్రియ ప్రారంభమైందని, క్షేత్రస్థాయి సిబ్బందికి అవగాహన వచ్చిన తర్వాత మండలానికి ఒక గ్రామం చొప్పున 650 గ్రామాల్లో రీ సర్వే చేస్తామని వివరించారు.ఇప్పటి వరకు 51 గ్రామాల్లోని 63,433 ఎకరాలకు సంబంధించిన డ్రోన్ ఇమేజెస్ ప్రింటింగ్‌ను పూర్తి చేసినట్లు తెలిపారు. 40 గ్రామాలకు సంబంధించి సరిహద్దులు, గ్రామ కంఠం, ప్రభుత్వ భూముల సర్వే ప్రక్రియ పూర్తి చేశామన్నారు. ప్రస్తుతం ఎంపిక చేసిన గ్రామాల్లో డ్రోన్ ఫ్లైయింగ్ జరుగుతుందని, సర్వే చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటించారు. ఇక కొత్త సర్వే విధానంపై 10,180 మంది క్షేత్రస్థాయి సిబ్బంది, 275 మంది మధ్యస్థాయి సిబ్బంది సర్వే ఆఫ్ ఇండియాలో సాఫ్ట్‌వేర్‌పై వీరంతా ప్రత్యేక శిక్షణ పొందినట్టు వివరించారు. 200 రోవర్‌లకు మొదటి విడతగా టెండర్ల ప్రక్రియ పూర్తి చేశామని అన్నారు ఇప్పటి వరకు 75 రోవర్లను జిల్లాలకు పంపిణీ చేశామన్నారు. సచివాలయాల్లోనే భూ రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభించనున్నట్టు సిద్ధార్థజైన్ తెలిపారు. అయితే గత ఏడాది డిసెంబర్ నెలలో ఈ పథకాన్ని ప్రారంభించిన సంగతి తెలిసిందే. వందేళ్లలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా భూముల రీసర్వే చేపడుతున్నామని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అప్పుడు హామీ ఇచ్చారు. 2023నాటికి సర్వే పూర్తి చేసి స్పష్టమైన రికార్డులు నిర్వహిస్తామన్నారు. ఇకపై భూ వివాదాలకు తావులేకుండా గ్రామ, వార్డు సచివాలయాల్లోనే పరిష్కార వేదికలను ఏర్పాటు చేస్తామన్నారు.


SNEHA CLUB — SNEHA MACS

స్నేహ మ్యూచువల్లీ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటి లిమిటెడ్

గత 20 సం॥లు గా సమాజ మార్పుకోసం కంపెనీకి వచ్చే లాభాలను పేదప్రజల కనీస అవసరాల కోసం ఖర్చు చేస్తూ సోషల్ ఇంజనీరింగ్ చేస్తున్నాం.

SCHEDULE OF INTEREST RATES ON FIXED & R.D. ACCOUNTS

| Term | General | Senior Citizens |
|---|---|---|
| 180 Days - 1 Year | 7% | 7.5% |
| 1 Year - 2 Years | 8% | 8.5% |
| 2 Years - 3 Years | 9% | 9.5% |
| 3 Years - 5 Years | 10% | 10.5% |
| Above 5 Years | 11% | 11.5% |
| Savings Bank A/c | 5% | 5% |
| Recurring Deposit | 6% | 6.5% |

J.B. RAJU, IIS, vrs Ambassador
Dr. B.M. Vinod Kumar IFS Retd
Nerella Koteswara Rao DGM vrs BSNL
Dr. Guduri Seethamaha Lakshmi
M. Padma Sarma D.E. vrs BSNL
G. Kenny Bob
Dr. N. Venkateswarlu Principal Retd, Govt. Dental College
P.M. Raju. Chief Engineer, Retd
A. Punna Rao Chief Manager, Retd, Canara Bank
Arepally Rajendar DGM vrs, NTPC
S. Rama Krishna

Chairman : Dr. K. Siva Bhagya Rao, IRS vrs

CONTACT :
Hyderabad 76600 27682, 7842106355
Visakhapatnam 0891-2791205, 9246663046, 7660027696, 7660027664
Vijayawada 76600 27670, 900062111
Tirupathi 94400 77239
Bapatla 94403 20562
Ponnur 99089 91763
Cherukupalli 79958 56068
Karlapalem 76600 27676

H.No. 6-29/3/12, 3rd Floor, Daulat Plaza, Lakdikapul, Hyderabad - 500 004
E-mail : snehamacsltd@gmail.com

# ప్రజాపాలన

## సంపాదకీయం

శనివారం 05, జూన్ 2021

## మీరు కోరిన 'సమాఖ్య' ఇదేనా, మోదీజీ?

సుందరసీమలు లక్షద్వీప్ దీవులు చివరిసారి దేశవ్యాప్తంగా పతాక శీర్షికలలో కనిపించిందెప్పుడు? రేయింబవళ్ల ప్రైవేట్ న్యూస్ చానెళ్లు అప్పటికి ఇంకా ఉనికిలోకే రాలేదు. 1989లో అప్పటి ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ తన సన్నిహిత మిత్రులు, కుటుంబంతో నూతన సంవత్సర వేడుకలను ఆ దీవులలోనే జరుపుకున్నారు. ప్రజల సొమ్మును వ్యక్తిగత విహారాలకు వెచ్చించవచ్చునా అనే విషయమై ఆనాడు పెద్ద చర్చే జరిగింది. ఆ తరువాత లక్షద్వీప్ మళ్ళీ జాతీయస్థాయిలో అందరి దృష్టికి రావడం ఇదే మొదటిసారి. ఇందుకు కచ్చితమైన కారణాలు ఉన్నాయి. ఆ కేంద్ర పాలిత ప్రాంత పరిపాలకుడు ఏకపక్షంగా కొత్త శాసనాలను ప్రకటించారు. 'కాషాయ ఎజెండా'ను తమపై రుద్దేందుకే ఆ చట్టాలను తీసుకువచ్చారని స్థానికులు భావిస్తున్నారు. సహజంగానే వారు బ,ˊయˊ రాం దో ళˊ న ల కˊ ం గురవుతున్నారు. లక్షద్వీప్ వాసుల వ్యాకులతకు మరో ముఖ్య కారణముంది. పరిపాలకుడు ప్రఫుల్ ఖోడా పటేల్ గతంలో గుజరాత్ హోం శాఖ సహాయ మంత్రిగా పని చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షాకు ఆయన సన్నిహితుడు. అటువంటి వ్యక్తి తీసుకువచ్చిన శాసనాలు కాబట్టే అవి ఒక ప్రత్యేక రాజకీయ ప్రాధాన్యాన్ని సంతరించుకున్నాయి. పైగా పటేల్ ఇప్పటికే కొన్ని తప్పుడు కారణాల మూలంగా వార్తల్లో ఉన్నారు. దాద్రా, నగర్ హవేలీ (ఈ కేంద్ర పాలిత ప్రాంతానికీ పటేలే పరిపాలకుడు)కి చాలాకాలంగా లోక్‌సభలో ప్రాతినిధ్యం వహిస్తున్న మోహన్ డేల్కర్ ఆత్మహత్యలో ఆయన ప్రమేయమున్నట్లు పోలీసు దర్యాప్తులో వెల్లడయింది. సినీ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుట్ ఆత్మహత్యకు ఇచ్చిన ప్రాధాన్యంలో వీసమెత్తు కూడా మోహన్ ఆత్మహత్యకు జాతీయ మీడియా ఇవ్వలేదు. కేంద్ర దర్యాప్తు సంస్థల అధికారులు ఎవ్వరూ హుటాహుటిన ముంబైకు వెళ్ళ లేదు. మరింత ముఖ్యమైన విషయమేమిటంటే అరేబియా సముద్రం, హిందూ మహాసముద్రం సంగమ స్థలిలో ఉన్న లక్షద్వీప్‌కు వ్యూహాత్మక ప్రాధాన్యమున్నది. ఆ దీవులలోని ప్రజలు ఇంచుమించు అందరూ ముస్లింలే. తమపై సాంస్కృతిక ఆధిపత్యాన్ని నెరపే ప్రయత్నాలు జరుగుతున్నాయని వారు ఆందోళన చెందుతున్నారు. భూముల క్రయవిక్రయాల విషయంలో కొత్త నిబంధనలు కానివ్వండి, మద్యపానాన్ని అనుమతించడం లేదా పశుమాంస విక్రయాలపై ఆంక్షలు కానివ్వండి, 'జాతీయవాద' హిందూత్వ ఎజెండాను తమపై రుద్దే ప్రయత్నాలలో భాగమేనని లక్ష ద్వీప్ ముస్లింలు విశ్వసిస్తున్నారు. అందుకే కొత్త శాసనాలను వ్యతిరేకిస్తున్నారు. ఈ క్రమంలో పరిపాలనా యంత్రాంగానికి, వారికి మధ్య జరుగుతున్న ఘర్షణలతో ఆ దీవులలోని ప్రశాంత పరిస్థితులకు ప్రమాదం వాటిల్లుతోంది. దాదాపు 65 వేల మంది జనాభా ఉన్న లక్షద్వీప్‌లో నేరాల రేటు స్వల్పాతి స్వల్పం. సువిశాల భారతావనిలోని ప్రతి ప్రాంతంలోనూ తమ రాజకీయ, భావజాల ఆధిపత్యాన్ని నెలకొల్పాలన్న దేశ పాలకుల ఆరాటం వల్లే లక్షద్వీప్‌లో వివాదాలు చెలరేగుతున్నాయని పలువురు విశ్వసిస్తున్నారు. అవును, ఇది న్యూఢిల్లీ, సుదూరంగా ఉన్నా కవారట్టి మధ్య వివాదం కాదుబీ అదొక తీవ్ర సంక్షోభం. బలంగా ఉన్న కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిరంతరం సంఘర్షణ జరుగుతూనే ఉంది. అంతూ పొంతూలేకుండా కొనసాగుతున్న ఈ కలహాగ్ని తాజాగా లక్షద్వీప్‌కు కూడా వ్యాపించింది. సరే, కేంద్ర–రాష్ట్ర సంబంధాలలో ప్రతికూలతలు ప్రబలని రాష్ట్రం, ప్రాంతం ఏదైనా ఉన్నదా? రోజూ ఎక్కడో ఒక చోట నుంచి ఈ సంఘర్షణలకు సంబం ధించిన వార్తలు వెలువడుతూనే ఉన్నాయి. వస్తుసేవల పన్ను ఆదాయం పంపకం తీరుతెన్నులపై ప్రతిపక్షాల పాలనలో ఉన్న రాష్ట్రాల ఆర్థికమంత్రుల తీవ్ర ఆక్షేపణలు, సంప్రదింపులు, చర్చలు లేకుండా పార్లమెంటులో ఆమోదాన్ని సాధించుకున్న కొత్త వ్యవసాయ చట్టాలపై కొనసాగుతున్న ఆందోళన, ఆక్సిజన్ సిలిండర్ల కొరతకు సంబంధించిన రగడ, వాక్సిన్ విధానం అమలు బాధ్యతను రాష్ట్రాలకు వదిలివెయ్యడం తదితర విషయాలపై కేంద్రంలోని మోదీ ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రుల మధ్య నెలకొన్న విభేదాలు.. వగైరా వివాదాస్పద వ్యవహారాలతో 'సహకార సమాఖ్య విధానం' ప్రమాదంలో పడింది. ఏడు సంవత్సరాల క్రితం నరేంద్ర మోదీ మొదటిసారి ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టినప్పుడు తమ ప్రభుత్వం సహకార సమాఖ్య విధానానికి కట్టుబడి ఉంటుందని దృఢస్వరంతో చెప్పారు. ఆ మాటను మోదీ మరచిపోయినా ప్రజలు మరచిపోతారా? కేంద్రం, రాష్ట్రాల మధ్య విశ్వాసరాహిత్యం ఎంతగా ఉందంటే, అరడజన్‌కు పైగా రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రాదేశిక ప్రాంతాలలో సిబిఐ కార్యకలాపాలకు 'సాధారణ అనుమతి'ని ఇప్పటికే ఉపసంహరించుకున్నాయి. కేంద్ర–రాష్ట్ర సంబంధాలలో విభేదాలు, ప్రత్యేకించి పశ్చిమ బెంగాల్‌లో ఒక రాజ్యాంగ సంక్షోభంగా పరిణమించవచ్చని పలువురు భయపడుతున్నారు. శాసనసభ ఎన్నికలలో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణమూల్ కాంగ్రెస్ చరిత్రాత్మక ఘనవిజయం సాధించడం మోదీ ప్రభుత్వాన్ని అమితంగా కలచివేస్తోంది. విజేత పక్షమూ కేంద్రం పట్ల తిరస్కారపూర్వక వైఖరి చూపుతుండడంతో కేంద్రం, బెంగాల్ ప్రభుత్వం మధ్య సంబంధాలు పూర్తిగా బెడిసి కొట్టాయి. బెంగాల్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కేంద్రానికి బదిలీ చేస్తూ కేంద్ర హోం మంత్రిత్వ శాఖ హఠాత్తుగా ఉత్తర్వులు జారీ చేయడమే ఇందుకొక తాజా నిదర్శనం. ఆ ఆదేశాలను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రభుత్వం నిర్ద్వంద్వంగా తిరస్కరించింది. రాజకీయ నిష్టూరాలకు ఇది సమయమేనా? కొవిడ్ విలయం, తుపాను బీభత్సం సవాళ్ల ద్వయాన్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం కలసికట్టుగా పని చేయవలసిన అవసరం లేదా? అయితే ప్రభుత్వాధినేతల అహాలు, రాజకీయ విభేదాల మూలంగా కేంద్రం, రాష్ట్రం మధ్య రాజ్యాంగబద్ధమైన ఏర్పాట్లు ఇంచుమించు విచ్ఛిన్నమైపోయాయి. కాకపోతే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని రాత్రికి రాత్రే కేంద్రానికి బదిలీ చేయడమేమిటి? మమత ప్రభుత్వంపై ప్రతీకార వైఖరితోనే కేంద్రం ఈ చర్య చేపట్టినట్టు ఎవరికైనా ఇట్టే అర్థమవుతుంది. తుపాను నష్టాలను సమీక్షించేందుకు రాష్ట్రానికి వచ్చిన ప్రధానమంత్రి 30 నిమిషాల పాటు వేచిఉండేలా ముఖ్యమంత్రి మమత, ఆమె ఉన్నతాధికారులు వ్యవహరించారన్న ఆరోపణతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని బదిలీ చేశారని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. మూడు పర్యాయాలు వరుసగా ముఖ్యమంత్రిగా ఎన్నికైన మమతా బెనర్జీ మరింత సమున్నత గౌరవానికి అర్హురాలు. ప్రధానమంత్రితో తాను ఒంటరిగా సమావేశమవ్వాలని మమత కోరుకున్నట్టయితే అటువంటి సమావేశానికి అభ్యంతరాలు, అడ్డంకులు ఏవీ ఉండేవి కావు. అయినా తమ రాజకీయ బాస్‌ల విచిత్ర క్రీడలకు ప్రభుత్వాధికారులు నిస్సహాయ బాధితులు ఎందుకు కావాలి? ప్రభుత్వాధినేతల స్వానురక్తి వైఖరులు, పోకడలతో సంప్రదింపులు, ఏకాభిప్రాయ సాధనకు ఎటువంటి ఆస్కారం ఉండడం లేదు. ఇది ఎంతైనా దురదృష్టకరమైన విషయం. మరి నరేంద్ర మోదీ కూడా ప్రధానమంత్రి కాకముందు మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్నారు. కేంద్రం నిరంతరం తనను లక్ష్యంగా చేసుకుంటోందని గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నకాలంలో మోదీ నిత్యం ఆక్షేపిస్తుండేవారు. 2013లో మతతత్వ హింసాకాండ బిల్లుపై చర్చించేందుకు ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ నిర్వహించిన జాతీయ సమైక్యతా మండలి సమావేశానికి మోదీ అసలు హాజరు కానేలేదు. అప్పటికే ఆయన్ని బీజేపీ ప్రధానమంత్రి అభ్యర్థిగా ప్రకటించారు. మోదీ రాజకీయ ఉత్థానాన్ని అడ్డుకునేందుకే జాతీయ సమైక్యతా మండలి సమావేశాన్ని నిర్వహిస్తున్నారని ఆయన మద్దతుదారులు ఆరోపించడం కూడా జరిగింది. మరో సందర్భంలో ప్రణాళికాసంఘంతో మోదీ బహిరంగంగా ఘర్షించారు. రాష్ట్రాలతో వ్యవహరించేటప్పుడు రాజ్యాంగం నిర్దేశించిన సమాఖ్యవ్యవస్థ నియమనిబంధనలను ప్రణాళికాసంఘం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని మోదీ ఆరోపించారు. తాను ప్రధానమంత్రి అయిన తరువాత ఆ సంస్థనే ఆయన పూర్తిగా రద్దు చేశారు! కేంద్రం– రాష్ట్ర ప్రభుత్వాల మధ్య విభేదాలను నియమనిబంధనల ప్రాతిపదికన పరిష్కరించేందుకు ఉద్దేశించిన సంస్థలలో ప్రణాళికాసంఘం ఒకటి. ఇప్పుడు కొవిడ్ విపత్తు నియంత్రణకు చేపడుతున్న చర్యలను సమీక్షించేందుకు దేశవ్యాప్తంగా జిల్లా కలెక్టర్లతో ప్రధానమంత్రి నేరుగా వీడియో సమావేశాల ద్వారా మాట్లాడుతున్నారు. వారితో సమష్టిగా చర్చలు జరుపుతున్నారు. ఇలా వ్యవహరించడం రాష్ట్ర ప్రభుత్వాలను ఉపేక్షించడం కాదా? సరే, ముఖ్యమంత్రులతోనూ ఆయన సమావేశమవుతున్నారు. అయితే అవి (జార?ండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరేన్ మాటలను విశ్వసిస్తే) ప్రధానమంత్రి 'మన్ కి బాత్' (మనసులోని మాట) వినడానికి మాత్రమే! రాష్ట్ర ప్రభుత్వాధినేతలు చెప్పే సమస్యలను వినడానికి ఎంతమాత్రం కాదు. మరి ఇది నిజంగా, ప్రధాని మోదీ ఒకనాడు ఆశించిన సమాఖ్య విధానమేనా? అసమ్మతిని, ప్రత్యామ్నాయ అధికార కేంద్రాలను ఎంతమాత్రం సహించని 'బిగ్ బాస్' అధ్యక్ష తరహా పాలనాశైలి మాత్రమే అందులో ప్రతిబింబించడం లేదా?

## ప్రతిజ్ఞ చేద్దాం!

ప్రతి సంవత్సరం మనం జనవరి 26 న గణతంత్ర దినోత్సవంని జరుపుకుంటాం. అంబేద్కర్ మహాశయుడు రచించిన రాజ్యాంగం 1950 జనవరి 26 న అమలులోకి వచ్చింది. ప్రతిజ్ఞ లో రాజ్యాంగ విలువలున్నాయి. దేశభక్తి గీతాలు మనలో ఉత్సాహాన్ని నింపుతాయి. స్వాతంత్ర ఉద్యమంలో వందేమాతరం సహా పలు గీతాలు ఆనాటి పౌరులలో దేశభక్తిని పెంచడానికి దోహదపడ్డాయి. స్వాతంత్ర ఉద్యమం అనంతరం వచ్చిన గీతాలలో ప్రతిజ్ఞకి అత్యంత ప్రాముఖ్యత ఉంది. 1962 లో చైనా, భారతదేశంల మధ్య యుద్ధం వచ్చినప్పుడు పౌరులలో దేశభక్తిని పెంచడానికి పైడిమర్రి ప్రతిజ్ఞ రాసారు. ఆయన ప్రతిజ్ఞతో పాటు పలు గ్రంథాలు రాశారు. ఆయన 1916 జూన్ 10 న జన్మించారు. పైడిమర్రి ప్రతిజ్ఞ విశిష్టమైనది. దేశభక్తి గీతాలకు, భారతదేశం నా మాతృభూమి ప్రతిజ్ఞకి తేడా ఉంది. దేశభక్తి గీతాలని రాగయుక్తంగా ఆలపిస్తాం. ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేస్తారు. ప్రతిజ్ఞ అంటే ఒక హామీ. అంటే ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం. నల్గొండ జిల్లాలోని అన్నేపర్తి గ్రామానికి చెందిన ప్రముఖ కవి పైడిమర్రి వెంకట సుబ్బారావు 1962 లో ప్రతిజ్ఞ రాసారు. 1965 జనవరి 26 న భారత ప్రభుత్వం ప్రతిజ్ఞని జాతీయ ప్రతిజ్ఞగా ఆమోదించింది. కవిగా, రచయితగా, ప్రభుత్వ ఉద్యోగిగా, దేశభక్తుడిగా పైడిమర్రి పేరు పొందారు. మనం రోజూ భారత దేశం నా మాతృభూమి అని చిన్నప్పుడు పాఠశాలల్లో ప్రతిజ్ఞని ఆలపించాం. కానీ మనలో ఎంతమంది దేశంపట్ల అభిమానం కల్గి ఉన్నాము. భారతీయులంతా నా సహోదరులు అని చదివాము. మనము పెద్దవారమయ్యాక మన తోటివారిని అలా చూడగలుతున్నామా? నేను నా దేశాన్ని ప్రేమిస్తున్నాను అని ఆలపించాము. గురజాడ అన్నట్లు "దేశమంటే మట్టికాదోయ్, దేశమంటే మనుషులోయ్"అన్న మాట మనలో ఎంతమందికి గుర్తుంది. పైడిమర్రి ఆశించినట్లు మనం కులమతాలకు అతీతంగా దేశంతోపాటు, ఈ దేశ ప్రజలని ప్రేమిస్తున్నామా? సుసంపన్నమైన, బహువిధమైన నా దేశ వారసత్వ సంపద నాకు గర్వ కారణం అని ప్రతిజ్ఞ చేసాం. ఈ ప్రతిజ్ఞ పదాలని ఆచరించినప్పుడే దానికి సార్థకత చేకూరుతుంది.

**యమ్. రామ్ ప్రదీప్**
**తిరువూరు, 9492712836**

## నూతన విద్యావిధానం అమలులో సవాళ్ళు అధిగమించాలి

ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలోని విద్యా విధానంలో సమూల మార్పులు తీసుకొచ్చే క్రమంలో జాతీయ నూతన విద్యావిధానాన్ని అనుసరించి కొత్త విధానానికి శ్రీకారం చుడుతోంది. ఇందులో భాగంగానే పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీచేసింది. నూతన విధానంతో అమల్లోకి రానున్న మార్పులు ఏమిటంటే? నూతన విద్యా విధానంలో భాగంగా ప్రస్తుతం ఉన్న 10o2 స్థానంలో 5o3o3o4 విధానం అమల్లోకి రానుంది. ఇందులో మూడు రకాల విద్యాసంస్థలు ఉండే అవకాశం ఉంది. ప్రాథమిక పాఠశాలల స్థానంలో ప్రీ ప్రైమరీ–1, ప్రీప్రైమరీ–2, ప్రిపరేటరీ ఫస్ట్ క్లాస్, 1వ తరగతి, 2వ తరగతి వరకు ఉంటాయి. వీటిని పౌండేషన్ పాఠశాలలుగా పిలుస్తారు. వీటి తర్వాత ప్రిలిమినరీ స్కూళ్లు (3,4,5 తరగతులు) రానున్నాయి. వీటి తర్వాత మిడిల్ స్కూళ్లు (6,7,8 తరగతులు), తర్వాత సెకండరీ స్కూళ్లు (9,10,11,12 తరగతులు) ఉంటాయి. ఇకపై అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు వైఎస్సార్ ప్రీ ప్రైమరీ పాఠశాలలుగా పని చేయనున్నాయి. ఈ విధానంలో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రభుత్వ పాఠశాలల్లో అనుసంధానమయ్యే విధంగా చేయాలనే ప్రతిపాదన ఉంది. ఒకే ప్రాంగణంలో ఇవి ఉండేలా చూస్తారు. వీటిని పౌండేషన్ స్కూళ్లుగా పరిగణిస్తారు. పౌండేషన్ పాఠశాలలో ఒక సెకండరీ గ్రేడ్ టీచర్ ఉంటారు. వీరు 1,2 తరగతుల విద్యార్థులకు బోధన చేస్తారు. ప్రిపరేటరీ –1 తరగతికి బోధనా సిబ్బందిని వేరుగా ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుత ప్రాథమిక పాఠశాలల్లో 3,4,5 తరగతుల విద్యార్థులను సమీపం అప్పర్ ప్రైమరీ పాఠశాలకు లేదా ఉన్నత పాఠశాలలకు తరలించనున్నారు. 3 కిలోమీటర్ల పరిధిలోపు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులనే ఇలా తరలించాలని సూచించారు. ఇలా అదనంగా చేరిన విద్యార్థులతో 150 మందికి మించితే దాన్ని హైస్కూల్ గా అప్గ్రేడ్ చేస్తారు. 5 కిలోమీటర్ల సమీపంలోని సెకండరీ పాఠశాలలో ఆయా మాధ్యమాల విద్యార్థుల సంఖ్యను అనుసరించి తెలుగు, ఇంగ్లీష్ మీడియం పాఠశాలలుగా కొనసాగిస్తారు. విద్యార్థుల సంఖ్య, మౌలిక వసతులను అనుసరించి సెకండరీ పాఠశాలలో ఇంటర్మీడియట్ ను ఏర్పాటు చేస్తారు. అక్కడ 12వ తరగతి వరకు ఉంటుంది. మండలానికి ఒకటి లేదా రెండు పాఠశాలల చొప్పున ఏర్పాటు చేస్తారు. ప్రీ ప్రైమరీ, ఫౌండేషన్, సెకండరీ పాఠశాలలను మ్యాపింగ్ చేసి స్కూల్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేస్తారు. ఇంటి సమీపంలో ప్రీ ప్రైమరీ పాఠ శాలలు ఉండేలా చర్యలు చేపట్టింది. ఫౌండేషన్ స్కూలు ఒక కిలోమీటరు పరిధిలోను, సెకండరీ పాఠశాలలు మూడు కిలోమీటర్ల పరిధిలోనూ ఉండేలా చూస్తుంది. టీచరు, విద్యార్థుల నిష్పత్తి ప్రాథమిక స్థాయిలో 1:30, మాధ్యమిక స్థాయిలో 1:35, సెకండరీ స్థాయిలో 1:40 చొప్పున ఉంటాయి. ఈ విధానం అందుబాటులోకి తీసుకొచ్చినా ఎక్కడా అంగన్‌వాడీ కేంద్రం గానీ, ప్రైమరీ స్కూల్ గానీ మూతపడ కూడదు. సెకండరీ పాఠశాలలకు సంబంధించి మండలానికి రెండు చొప్పున 9 నుండి 12 వ తరగతులు ఉండేలా ప్రణాళిక రూపొందించి అదనపు తరగతి గదుల నిర్మాణం ఏమేరకు అవసరమో నిర్ణయించాల్సి ఉంది. నూతన జాతీయ విద్యావిధానం (ఎన్.ఈ.పి–2020) ననుసరించి రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విద్యావిధానంలో పలు మార్పులు – చేర్పులు చేయుటకు 172 ఉత్తర్వును జారీచేసింది. నూతన విద్యా విధానంలో పుర్వప్రాథమిక 1 మరియు 2లకు, ఒకటి మరియు రెండు తరగతుల ఫౌండేషన్ కోర్సు విద్యను కలిపి 3,4,5 తరగతులను మాత్రం మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉన్నత పాఠశాలలో కలపడం ద్వారా పేద పిల్లలు విద్యకు దూరం కాబడి డ్రాపౌట్స్ గా మారతారని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. వీటిమీద నెలకొన్న సందేహాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ఏ ఒక్క విద్యార్థి డ్రాప్‌ఔట్ కాకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. వయసు, మానసిక స్థితి రీత్యా 1 నుండి 5 తరగతుల ప్రాథమిక తరగతులను విడదీయకుండా అలాగే ఉంచాలని, ఈ ఏజ్ గ్రూప్ పిల్లలను మిడిల్ స్కూల్, హై స్కూల్ పిల్లలతో కలపడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశాలు ఉన్నాయని మానసిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. అంగన్వాడీ కేంద్రాలను పుర్వప్రాథమిక పాఠశాలలుగా మార్పును ఆహ్వానిస్తున్నామని, దీన్ని ప్రాథమిక విద్యకు అనుసంధానం చేసి ప్రధానోపాధ్యాయుడు పోస్టును సృష్టించి వారి ఆధ్వర్యంలో నడపాలని ఉపాధ్యాయ సంఘాలు చెబుతున్నాయి. ప్రతి తరగతికి ఒక టీచర్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. అవసరమైన పోస్టులు భర్తీ చేయుటకు తక్షణమే నూతన డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరుతున్నారు. ప్రస్తుతం వున్న ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలను యధాతథంగా కొనసాగించాలని, ఉన్నత పాఠశాలల్లో సమాంతరంగా తెలుగు, ఇంగ్లీష్ మీడియంలను యధాతథంగా కొనసాగించాలని, ప్రతి మండలంలో అత్యధిక విద్యార్థుల సంఖ్య కల్గిన ఉన్నత పాఠశాలల్లో 11, 12 తరగతులు (ఇంటర్మీడియట్) ప్రవేశపెట్టి , అర్హత గల



స్కూల్ అసిస్టెంట్లకు జూనియర్ లెక్చరర్ లేదా పిజీటి గా పదోన్నతి కల్పించి భోధన చేసేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు. "నాడు నేడు" ద్వారా పునర్నిర్మాణ పనులు పూర్తి చేసుకున్న ప్రాథమిక పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ మరియు ఫౌండేషన్ స్కూల్ ప్రారంభిస్తే మంచిది. ఇప్పటికే ఆకర్షణీయమైన భవనాలు కలిగి ఉన్నందున విద్యార్థుల తల్లిదండ్రులను మరింతగా ఆకట్టుకునే అవకాశం ఉంటుంది. 3,4,5 తరగతుల విద్యార్థుల వయసుకు మూడు కిలో మీటర్ల దూరం ప్రయాణం తల్లిదండ్రులకి వ్యతిరేక భావన కల్పించడంతో పాటు, విద్యార్థుల వయసుకి కష్టతరం అవుతుంది. కావున దీన్ని ప్రభుత్వం గమనించాల్సి ఉంటుంది. ప్రస్తుతం అప్పర్ ప్రైమరీ స్కూల్ లేని చోట 3,4,5 తరగతుల విద్యార్థులను అదే గ్రామంలో ఉన్నత పాఠశాలలకు సర్దుబాటు చేయకుండా ప్రిప్రైమరి తరగతులను, ప్రస్తుతం ఉన్న ప్రాథమిక పాఠశాలల్లో కలిపి కొంతకాలం నిర్వహించాలి. దీనివల్ల గ్రామంలోనే అందుబాటు దూరంలోనే పిల్లలకు విద్య అందించవచ్చు. అంతేగాక నూతన విద్యావిధానం మొదటి స్థాయి అయిన 5o3 విజయవంతం చేయడానికి అవకాశం ఉంది. రెండవ స్థాయి లో 6,7,8 తరగతులు మిడిల్ స్కూల్ గా ప్రస్తుతం ఉన్న అప్పర్ ప్రైమరీ స్కూల్ నే కొనసాగించవచ్చు, తర్వాత 9,10,11,12 తరగతులు సెకండరీ స్కూల్ గా ప్రస్తుతం ఉన్న ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తే బాగుంటుంది. ప్రీ ప్రైమరీ మరియు ఫౌండేషన్ స్కూల్లో తరగతికి ఒక ఉపాధ్యాయుడు వీలుకాని పక్షంలో తరగతికి ఒక అకడమిక్ ఇన్స్ట్రక్టర్ ఉండేలా చూడాలి. అయితే కోతా విద్యా విధానం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకేసారి అమలు చేయకుండా, ముందుగా ఏదయినా ఒక యాజమాన్యంలో లేదా ఒక డివిజన్ పరిధిలో పైలట్ ప్రాజెక్టు కింద తీసుకుని అమలుచేసి విజయవంతం అయిన తర్వాత దాన్ని రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తే మంచిదని విద్యావేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

–వాసిలి సురేష్

# గత ప్రభుత్వాలు ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి కి 15 రకాల స్కీములను ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించాలి

## -డీబీహెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ డిమాండ్



నరసరావుపేట, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: గత కాంగ్రెస్,టీడీపీ ప్రభుత్వాలలో ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేక రాయితీలు ద్వారా అమలుచేస్తున్న ప్రభుత్వ స్కీములలో 15 రకముల స్కీములకు ప్రస్తుత ప్రభుత్వం నిధులు మంజూరు చేయకుండా వారి అభివృద్ధిని అడ్డుకోవడం సబబు కాదని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా.గోదా రమేష్ కుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక నరసరావుపేటలోని డీబీహెచ్ పీయస్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ పథకం ద్వారా విదేశాలలో వైద్య విద్య మరియు వివిధ ఉన్నత మైన విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినీ, విద్యార్థులకు సంవత్సరానికి 10 లక్షలు కళాశాల ఫీజుచెల్లించేదని తెలంగాణా ప్రభుత్వం 20లక్షలు చెల్లిస్తుందని వైస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత విదేశాలలో ఉన్నత చదువులు అభ్యసించే నిరుపేద ఎస్సీ,ఎస్టీలకు ఫీజు చెల్లించకపోవడంతో ఆయా కళాశాలల యాజమాన్యాలు విద్యార్థినీ,విద్యార్థులను కళాశాలల నుండి బయటకు గెంటివేశారని వారిలో కొంతమంది మన రాష్ట్రానికి రాగలిగారని కొంతమందికి విమాన చార్జీలు కూడా లేక తినడానికి తిండి కూడా లేక నానా రకాల ఇబ్బందులకు గురవుతున్నారని విమాన ఛార్జీలతో ఇంటికొచ్చిన విద్యార్థినీ,విద్యార్థుల భవిష్యత్ ఏంటో అర్థంకాక తల్లిదండ్రులు మానసిక ఆవేదనకు గురవుతున్నారని ప్రభుత్వం ఆర్థిక బడ్జెట్ లో ఎస్సీ,ఎస్టీలకు కేటాయించిన నిధులను తక్షణమే విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసిస్తూ ఇబ్బందులను ఎదుర్కుంటున్న విద్యార్థినీ,విద్యార్థులకు కేటాయించే విధంగా ఎస్సీలందరూ రాజకీయ పార్టీలకతీతంగా పోరాడి సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ దృష్టికి మరియు ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సమస్యను పరిష్కారానికి ఎస్సీలందరూ ఐక్యంగా పోరాడాల్సిన అవసరముందని ఎస్సీల అభివృద్ధి కొరకు గత ప్రభుత్వాలలోని పథకాలైన

1.భూమి కొనుగోలు పథకం (ల్యాండ్ పర్చేజింగ్ స్కీము.)
2. బెస్ట్ అవైలబుల్ స్కీమ్
3. కులాంతర వివాహాల ప్రోత్సాహం
4అంబేద్కర్ విదేశీ విద్యా పథకం
5.ఎస్సీ కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా బ్యాంకు లింక్ లోన్స్
6. స్టడీ లీవు పూర్వస్థితిని మార్చివేయడం
7.ఏపీ స్టడీ సర్కిల్
8.బుక్ బ్యాంక్ స్కీమ్ పథకం
9.వేల కోట్ల సబ్ ప్లాన్ నిధులు బదలాయింపు
10.ఎస్సీ,ఎస్టీ అసైన్డ్ ల్యాండ్స్ స్వాధీనం ఇండ్ల స్థలాలకు కేటాయింపులు
11.ప్రధాన్ మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన (పిఎమ్‌జివై) ఎస్సీ జనాభా 50% ఉన్న షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) మెజారిటీ గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రాయోజిత పైలట్ పథకం 'ప్రధాన్ మంత్రి ఆదర్శ్ గ్రామ యోజన' (పిఎంజి)
12.నేషనల్ షెడ్యూల్డ్ కాస్ట్స్ ఫైనాన్స్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ద్వారా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే స్కీమ్స్ ను రెండు సంవత్సరాల నుంచి ఒక్క లోను కూడా ఇవ్వబడలేదు.
13. నేషనల్ సఫాయ్ కరంచారిస్ ఫైనాన్స్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌లి లి(ఎన్ఎస్‌కెఎఫ్‌డిసి): రెల్లి కార్పొరేషన్ పెట్టి కూడా ఏ ఒక్కరికీ కూడా సఫాయి కర్మచారి లోన్లు ఇప్పటి వరకు ఇవ్వడం జరగలేదు.
14.స్టాండప్ ఇండియా ద్వారా ఎస్సీ ఎస్టీలకు రుణాలు ఇచ్చే కేంద్ర ప్రభుత్వ పథకాల రద్దు.
15. జీవో.ఎం.ఎస్.నెంబర్: 77 ద్వారా జగనన్న విద్యా దీవెన, జగనన్న వసతి దీవెన ద్వారా కన్వీనర్ కోటా మినహాయించి మిగతా ఏ కోర్సులో చేరిన వారికి ఉపకారవేతనాలు ఉండవని 77 జీవో తెలియజేస్తుంది.

పైన తెలిపిన 15 రకాల పథకాలకు వైస్సార్ సీపీ అధికారంలోకి వచ్చిన తరువాత రెండు సంవత్సరముల నుండి తగిన నిధులు సమకూర్చక ఎస్సీ,ఎస్టీల అభివృద్ధి అంధకారంలా ఉందని ప్రభుత్వం ఈమధ్య నిర్వహించిన అసెంబ్లీ సమావేశం లో బడ్జెట్ లో కేటాయించిన నిధులను పైన తెలిపిన పథకాలకు కేటాయించి ప్రభుత్వం ఎస్సీల అభివృద్ధికి పాటుపడుతుందని నిరూపించాలని రమేష్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అపోహలు నమ్మొద్దు.. ప్రతి ఒక్కరు కరోనా వ్యాక్సిన్ వేయించుకోవాలి: అనిగండ్లపాడు గ్రామ సర్పంచ్ బి.జోతి బ్రహ్మం



పెనుగంచిప్రోలు, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం(సచివాలయం-1) లో 45 సంవత్సరాలు నిండిన వారికి పెనుగంచిప్రోలు పి హెచ్సి డాక్టర్ అనిల్ కుమార్, ఎండిఓ బి. రాజు ఆధ్వ ర్యంలో వ్యాక్సిన్ ప్రక్రియ నిర్వహించారు, ముందుగా గ్రామ సర్పంచ్ బి. జోతి బ్రహ్మం వ్యాక్సిన్ వేయించుకున్నారు, తదుపరి ఆమె మాట్లాడుతూ 45 సంవత్స రాలు నిండిన ప్రతి ఒక్కరు వ్యాక్సిన్ వేయించుకోవా లి, ఎటువంటి అపోహలు నమ్మవద్దని, కరోనా రహిత అనిగండ్లపాడు గ్రామంగా తీర్చిదిద్దాలని ఆమె పేర్కొన్నారు,ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బి జ్యోతి బ్ర హ్మం, పంచాయతీ కార్యదర్శి అలీమ్, గ్రామ నాయకు లు బోశెట్టి.బ్రహ్మం, పిడికిటి. కోటేశ్వరరావు, ఎంపిహె చ్ఇఓ సత్యనారాయణ, ఏఎన్ఎంలు ప్రమీల, మల్లే శ్వరి, శృతి , సచివాలయం మహిళా పోలీసులు చం దన,శ్రవంతి మరియు ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట కోవిడ్ కేర్ సెంటర్ కు దాతల విరాళాలు





:పెనుగంచిప్రోలుజూన్4ప్రజాపాలన: జగ్గయ్యపేట పట్ట ణంలోని బాలికల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశా లలో 100 పడకలతో ఏర్పాటు చేసిన కోవిడ్ కేర్ సెం టర్ కు దాతలు విరాళాలు అందజేస్తున్నారు. శుక్రవారం అనిగండ్లపాడు గ్రామ సర్పంచ్ బి.జ్యోతి బ్రహ్మం కోవిడ్ బాధితులకు చికిత్స నిమిత్తం రూ. 10 వేల రూపాయల నగదు,శ్రీ తిరుపతమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ గంగూరి. గోపి మురళి,కోవిడ్ బాధితులకు చి కిత్స నిమిత్తం రూ. 10 వేల రూపాయల నగదు రాష్ట్ర ప్రభుత్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామి నే ని ఉదయభానుకు అందజేశారుఈ కార్యక్రమంలో పె నుగంచిప్రోలు మండల పార్టీ అధ్యక్షులు వూట్ల. నాగేశ్వరరావు,వేల్పుల.రవికుమార్, మండల, గ్రామం నా యకులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయ భవనాలను త్వరితగతిన పూర్తి చేయాలి:జాయింట్ కలెక్టర్ మోహన్ కుమార్



జగ్గయ్యపేట జూన్ 4 ప్రజా పాలన ప్రతినిధి:జగ్గయ్య పేట నియోజకవర్గంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ ప్రా థమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలని కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ మోహ న్ కుమార్ ఆదేశించారు. శుక్రవారం పెనుగంచిప్రోలు గ్రామంలోని కంఠంనేని ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభు త్వ విప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉ దయభాను అధ్యక్షతన జగ్గయ్యపేట నియోజక వర్గం లో నూతనంగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వైఎస్ఆర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నిర్మాణాలపై నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ సామి నేని ఉదయభాను మాట్లాడుతూ 2 నెలల్లో సచివాల య భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికా రులు, కాంట్రాక్టర్ లను ఆదేశించారు.ఈ కార్యక్రమం లో జిల్లా పంచాయతీ రాజ్ అధికారి సాయిబాబు, పంచాయతీ రాజ్ శాఖ ఎస్సి పి ప్రకాష్ నాయుడు, పంచాయతీ రాజ్ శాఖ ఈఈ అక్కినేని వెంకటేశ్వర రావు, పంచాయతీ రాజ్ శాఖ జగ్గయ్యపేట, నందిగా మ డీఈ లు కృష్ణ కిరణ్, శ్రీనివాసరావు, అగ్రికల్చర్ ఏ డీ శ్రీనివాసరావు, నియోజకవర్గ అధికారులు, కాంట్రాక్టర్లు, గ్రామ నాయకులు, సర్పంచ్ లు, ఇంజనీరింగ్ అసి స్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల్లో వచ్చే ఆరోగ్య సమస్యలను పరిష్కరించేందుకు జూమ్ మీటింగ్ ద్వారా గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక అవగాహన



కంచికచర్ల జూన్4 ప్రజాపాలన ప్రతినిధి:కంచికచర్ల మండలం పేరకలపాడు గ్రామ సర్పంచ్ మన్నె సా త్విక సాంకేతిక విజ్ఞానం ద్వారా మహిళల్లో వచ్చే ఆ రోగ్య సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. విజయవాడలో ప్రఖ్యాతిగాంచిన ప్రసూతి, ప్రసవ సంబంధ వైద్య నిపుణులతో జూమ్ మీటింగ్ ద్వారా గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక అవగాహన కల్పించా రు. విద్యావంతురాలైన మన్నె సాత్విక సర్పంచ్ గా సాధారణ విధులకు అదనంగా స్త్రీల ఆరోగ్య సమస్య ల పట్ల శ్రద్ధ వహించడం, సర్పంచ్ అందరి మన్ననలు పొందుతోంది. విజయవాడ అను మై బేబీ హాస్పిటల్ ప్రముఖ ప్రసూతి మరియు ప్రసవ సంబంధ వైద్య ని పుణులు డాక్టర్ బత్తుల కవితతో పేరకలపాడు పంచా యతీ కార్యాలయంలో శుక్రవారం నాడు గ్రామంలోని గర్భిణీ స్త్రీలను, ఏఎన్ఎం ఆశావర్కర్ల ను సమావేశ పరచారు. గర్భిణీ స్త్రీలలో సాధారణంగా వచ్చే సమ స్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి జూమ్ యా ప్ ద్వారా డాక్టర్ కవిత గర్భిణీ స్త్రీల తో ముఖాముఖి సంభాషించి వారి సమస్యలకు పరిష్కారం చూపారు. గర్భిణీ స్త్రీలు తీసుకోవలసిన ఆహారం, పోషక పదార్థాలు, జాగ్రత్తలను డాక్టర్ కవిత వివరించారు. ఈ సం దర్భంగా గర్భిణీ స్త్రీలు డాక్టర్ కవిత తో నేరుగా తమ సమస్యలు వివరించి పరిష్కారాలు పొందారు. ప్రస్తు తం కరోనా సెకండ్ వేవ్ తీవ్రంగా విస్తరిస్తున్న నేపథ్యంలో, గర్భిణీ స్త్రీలు ఆసుపత్రులకు నేరుగా వెళ్లి ప రీక్షలు చేయించుకోవటం వంటివి సమస్యలతో కూడి ఉన్నందున గ్రామ సర్పంచ్ సాత్విక జూమ్ యాప్ ద్వారా తమ సమస్యలకు పరిష్కారం చూపించటం పట్ల గ్రామంలో మహిళలు సర్పంచ్ ను ప్రత్యేకంగా అ భినందిస్తున్నారు.

## ఒక్క నిమిషం మీ కుటుంబం కోసం ఆలోచించండి: ఎస్ఐ రంగనాథ్



కంచికచర్ల జూన్ 4 ( ప్రజాపాలన) ప్రపంచంలో మని షి జన్మ పొందటానికి తల్లి గర్భంలో తొమ్మిది నెలలు వేచి చూడాలి నడక రావడానికి రెండు సంవత్సరాలు స్కూల్ కి వెళ్లడానికి మూడు సంవత్సరాలు ఓటు హ క్కుకై 18 సంవత్సరాలు ఉద్యోగం కోసం 25 సంవత్స రాలు పెళ్లి కోసం 25 నుంచి 30 సంవత్సరాలు ఇలా ఎన్నో సందర్భాల్లో వేచి ఉంటాం కానీ వాహనాలు న డుపుతున్నప్పుడు 30 సెకండ్లు కూడా ఆగ లేక పోతే వాహనదారులు ఇలాగే ప్రాణాలు కోల్పోతారని అన డానికి ఇది ఒక ఉదాహరణ అని స్థానిక ఎస్ఐ రంగ నాథ్ పేర్కొన్నారు విజయవాడ హైదరాబాద్ జాతీయ రహదారిపై శుక్రవారం ఉదయం కంచికచర్ల నుంచి నందిగామ వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనం ముందు వె ళ్తున్న ఇసుక టిప్పర్ ను నువెనకనుంచి ఢీకొనడంతో ఈ ప్రమాదంలో బైక్ పై ప్రయాణిస్తున్న పెండ్యాల గ్రా మానికి చెందిన నిజాముద్దీన్ తీవ్ర గాయాలు కావ డంతో హైవే అంబులెన్సో నందిగామ ప్రభుత్వ ఆ సుపత్రికి తరలించారు చికిత్స పొందుతూ నిజాము ద్దీన్ మృతి చెందారు సమాచారం తెలుసుకున్న స్థాని క ఎస్ఐ రంగనాథ్ సంఘటనా స్థలానికి చేరుకొని పరి శీలిస్తుండగా అదే సమయంలో వేగంగా వెళ్తున్న ద్వి చక్ర వాహనదారులను ఆపి ఎస్ఐ మాట్లాడుతూ ద యచేసి సరైన వేగం సరైన దిశలో ట్రాఫిక్ నియమా లను పాటిస్తూ హెల్మెట్ వినియోగిస్తూ తమ వాహనా లను నియంత్రణ లో ఉంచుకొని నడపాలన్నారు మ రియు సురక్షితంగా మీ గృహానికి చేరుకోండని అలా గే మీ కోసం మీ యొక్క కుటుంబ సభ్యులు మీ పిల్ల లు మీ ఇంటి వద్ద ఎదురుచూస్తున్నారని మరువకండి జాగ్రత్తగా వెళ్ళండి సురక్షితంగా ఉండండి అని ఎస్సై సూచించారు అంతేకాకుండా ఇన్ని సార్లు అవగాహన చేసినప్పటికీ వాహనదారులు పద్ధతి మార్చుకోకపోతే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబ డ తాయని హెచ్చరించారు.

## సూర్యచంద్రులున్నంత కాలం దేవినేని వెంకట రమణ,తంగిరాల ప్రభాకర్ రావు ప్రజల గుండెల్లో ఉంటారు:దేవినేనిఉమామహేశ్వరరావు,తంగిరాల.సౌమ్య



నందిగామ, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: స్వర్గీయ దేవినేని వెంకటరమణ 22 వర్ధంతిని పురస్కరించుకొని నం దిగా మ నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యురాలు తంగి రాల సౌమ్య, తేదేపా నేతలతో కలిసి రమణా ఘాట్ వద్ద నివాళులు అర్పించారు అనంతరం కంచికచర్ల, అంబారుపేట, నందిగామలలో దేవినేని వెంకటర మ ణ, తంగిరాల ప్రభాకరరావు విగ్రహాలకు పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈ సం దర్భంగా ఆ మె మాట్లాడుతూ19994 శాసన సభ ఎ న్నికల ముం దు ఒక కార్యకర్తగా, ఒక నాయకుడి గా ఈ ప్రాంతంలో ఒక బలమైన ముద్ర వేసారు. ఈ రోజుకీ కూడా అంద రూ ఇళ్లల్లో రమణ ఫోటో పెట్టుకున్నారు అంటే అది ఆయన అందించిన సేవఫ్లోరైడ్ ప్రాంతా ల్లో ప్రజలకు త్రాగునీరు అందించారుసాగునీటి రం గంలో పెద్ద ఎ త్తున దృష్టి పెట్టిన ఘనత కూడా రమణకి దక్కుతుం దిసూర్యచంద్రులు ఉన్నంత వరకు రమ ణ, తంగిరాల ప్రభాకర్ రావు ఈ ప్రాంత ప్రజల గుండెల్లో ఉంటారన్నారు.శ్రమదానం లో భాగంగా చంద్ర బాబుని ఈ ప్రాంతానికి తీసుకువచ్చి శ్రమదానం అంటే ఏమిటో చేసి చూపించారుఆయన మన మధ్య లేకపో వడం చాలా బాధాకరం ఆయన ఆత్మకు శాంతి కలగా లని కోరుకుంటున్నానన్నారు.తప్పకుండా ఆయన చూపి న అడుగుజాడల్లో మేమందరం ముందుకు వె ళ్తామ ని తెలియజేస్తున్నానన్నారు.

## ఘనంగా హనుమజ్జయంతి ఉత్సవాలు



పొన్నూరు, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: కరాళ నృత్యం చేస్తున్న కరోన మహామ్మారి నుంచి సమస్తమానవాళిని కాపాడి ఆదుకోవయ్యా ఆంజనేయ అంటూ వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య వీరాంజనేయ స్వామివారిని వేడుకున్నారు. శుక్రవారం హనుమజ్జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పొన్నూరు పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వర స్వామి - శ్రీ వీరాంజనేయ స్వామి వార్ల దేవస్థాన ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ స్వామివారిని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దర్శించుకున్నారు. వేకువజామునుంచే స్వామివారికి నిర్వహించిన పంచామృత అభిషేకం, ప్రత్యేక అలంకరణ, లక్ష తమలపాకుల పూజ వంటి పవిత్ర కార్యక్రమాలలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పాలుపంచుకున్నారు. దేవస్థాన ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ను వేదమంత్రాలతో ఆశీర్వదించగా, దేవాదాయ అధికారులు దేవస్థాన మర్యాదలను అందజేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో విరాజిల్లాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆకాంక్షించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలో కొలువైయున్న శ్రీ మహావీర గరుత్మంత స్వామివారిని, శ్రీ సహస్రలింగేశ్వర స్వామివారిని, శ్రీ కాలభైరవస్వామివారిని, శ్రీ దశావతారస్వామివార్లను, శ్రీ స్వ ర్ణ వేంకటేశ్వర స్వామివారిని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దర్శించుకున్నారు.శ్రీ వీరాంజనేయ స్వామివారి పూజలతో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు స్వామివారి ని దర్శించుకున్నారు. మొక్కుబడులు చెల్లించుకున్నారు.

# పోర్త్ ఫైన్ బియ్యం పరిశీలన



పొన్నూరు, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలకు ఫోర్త్ ఫైడ్ బియ్యాన్ని అందిస్తోందని సివిల్ సప్లిస్ ఏ ఎస్ ఓ బాష తెలిపారు.స్థానిక ముబారక్ నగర్ లోని ప్రభుత్వ చౌక ధరల దుకాణంలో ఉన్న బియ్యాన్ని ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లోని, గర్భిణీలకు, బాలింతలకు ,చిన్నారులకు పౌష్టికాహారం అందించే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ పథకం ప్రారంభించారన్నారు.దీనిలో భాగంగా ఇప్పటికే ఆయా రేషన్ షాపులకు బియ్యం వచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో సీఎస్ డిటి బి.ఓంకార్ పాల్గొన్నారు

## పశ్చిమ లో 'జగనన్న పాల వెల్లువ'కు సీఎం జగన్ శ్రీకారం

అమరావతి,జూన్4(ప్రజాపాలన ప్రతినిధి):పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా ఏపీ అమూల్ పాల వెల్లువ ప్రాజెక్టును చేపట్టిన రాష్ట్ర ప్రభుత్వం, మరో అడుగు ముందుకు వేసింది. పశ్చిమ గోదావరి జిల్లాలో పాల సేకరణ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తన క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న పాల వెల్లువకు శ్రీకారం చుట్టామన్నారు. పాదయాత్రలో పాల రైతుల కష్టాలు చూశానని, లీటర్ పాల ధర కంటే లీటర్ నీళ్ల ధరే ఎక్కువ ఉందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారని తెలిపారు."ఇచ్చిన హామీ మేరకు పాడి రైతుల కోసం అమూల్ ప్రాజెక్ట్‌ను తీసుకొచ్చాం. అమూల్ సంస్థలో వాటాదారులంతా పాలు పోసే అక్కాచెల్లెమ్మలు. పాలసేకరణలో చెల్లించే ధరలు మిగిలిన సంస్థల కంటే అమూల్ సంస్థలో ఎక్కువ. అమూల్ ద్వారా పాడిరైతులకు మంచి లాభాలు వస్తున్నాయి" అని సీఎం అన్నారు. అమూల్ ఇప్పటికే చిత్తూరు, వైఎస్సార్, ప్రకాశం, గుంటూరు జిల్లాల్లో పాలు సేకరిస్తోంది. ఇప్పుడు పశ్చిమ గోదావరి జిల్లాలో తొలి విడతగా 142 గ్రామాల్లో పాలు సేకరించనుంది. 10 రోజులకు ఒకసారి పాడి రైతులకు బిల్లు చెల్లిస్తోంది.

# అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తులు అరెస్ట్...106 బాటిళ్లు స్వాధీనం




పొన్నూరు, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: :అక్రమ మద్యం విక్రయిస్తున్న వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుంచి 100 మద్యం బాటిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు పొన్నూరు రూరల్ సిఐ శ్రీనివాస్ తెలిపారు. గురువారం రూరల్ పోలీస్ స్టేషన్ లో జరిగిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలు తెలిపారు. కసుక్రరు గ్రామానికి చెందిన జల్లిపల్లి శివయ్య , వెంకటేశ్వర్లు వడ్డిముక్కల గ్రామంలోని నా లుగు రోడ్ల కూడలి ప్రాంతంలో గురువారం సాయంత్రం జల్లిపల్లి శివయ్య అనునతను మద్యం తీసుకుని వస్తునాడని సమాచారము మేరకు ఎస్సై పి.భాగ్యరాజు సిబ్బంది అదువులోకి తీసుకున్నారని తెలిపారు. విచారణలో సదరు ముద్దాయి దగ్గర 100 క్వార్టర్ బాటిల్స్ గ్రీన్ ఛాయన్ సుపీరియర్‌విస్కీ బ్రాండ్ లు ఉ న్నాయన్నారు వాటి విలువ 25,000/ గా ఉందన్నారు., ప్రభుత్వం వారి నుండి ఎటువంటి అనుమతిలేకుండా మద్యం కలిగి వుండి అక్రమంగా రవాణా చేయడం నేరం కాబట్టి అతనిని అరెస్ట్ చేసి అతని వద్ద వున్నా 100 క్వార్టర్ బాటిల్స్ ను తదువరి దర్యాప్తు నిమిత్తం స్వాదీనపర్చుకున్నామన్నారు. అలాగే బుధవారం సాయంత్రం 7.00 గంటల సమయములో ములుకు దురు అడ్డ రోడ్ లో బడ్డి కొట్టు నడుపుతూ ఎటువంటి అనుమతి లేకుండా మద్యం అమ్ముతున్న సాతర శివ వెంకట ప్రసాద్ వద్ద రెండు ఫుల్ బాటిల్స్ నా లుగు క్వార్టర్ బాటిల్స్ ను స్వాధీనంపర్చుకుని సదరు శివ వెంకట ప్రసాద్ ను అరెస్ట్ చేసి గురువారం కోర్ట్ లో హాజరు పరచి రిమాండ్ కు తరలించామన్నారు. పొన్నూరు రూరల్ పరిదిలో ఎవరైనా అనుమతిలేని మద్యం అమ్మినట్లతే, వారిపై చట్ట పరముగా కటిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిబ్బంది పాల్గొన్నారు.

## 96 మద్యం బాటిళ్లు స్వాధీనం



బెల్లంకొండ,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని పులిచింతల ముంపు గ్రామమైన ఎమ్మాజీగూడెం గ్రామంలో పోలీసులకు ముందస్తు సమాచారంతో ఆ గ్రామానికి చెందిన తమ్మిశెట్టి హనుమంతరావు అను వ్యక్తి ఇంటి సమీపంలో 96 కోటర్ బాటిల్ లను స్వాధీనం చేసుకోని హనుమంతు రావు పై కేసు నమోదు చేయడం జరిగిందని స్థానిక ఎస్సై కుర్రి. రాజశేఖర్ తెలిపారు రాజశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ మద్యం తెచ్చిన అమ్మిన గుడుంబా తయారుచేసిన అమ్మినట్టు తనకు సమాచారం అందినా ఎంతటి వారైనా సరే సహించేది లేదని అలాంటి వ్యక్తులపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు హెచ్చరించారు ఈ దాడుల్లో స్థానిక సిబ్బంది పాల్గొన్నారని అన్నారు.

## చిన్నపాటి ఉరుములు మెరుపులతో వర్షం



బెల్లంకొండ,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని వివిధ గ్రామాల లో శుక్రవారం సాయంత్రం నాలుగు గంటల నుండి 5 గంటల వరకు చిన్నపాటి ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది చిన్నపాటి వర్షానికి మారుమూల గ్రామాలలో రోడ్లు చిత్తడి గా మారాయి వాహనచోదకులు పాదచారులు రాకపోకలకు అవస్థలు గురయ్యారు తదితర ప్రాంతాల్లో వర్షపు నీరు బయటకు వెళ్లే మార్గం లేకపోవడంతో రోడ్ల పైనే నిలిచిపోయింది బెల్లంకొండ లో కురిసిన వర్షానికి మురుగు కాలువలలో ఉన్న నీరు తో వర్షపు నీరు తోడై బెల్లంకొండ ప్రధాన రహదారికి చేరుకోవడం జరిగింది అక్కడినుండి వెళ్ల లేక వర్షపునీరు నిలబడడం కొసమెరుపు.

## హలో మాదిగ...ఛలో గురజవోలు

**మాదిగల పై దాడి సేసిన అగ్రవర్ణాల వాళ్ళను అరెస్టు చెయ్యాలి.. ఎమ్మార్పీఎస్**



నాదెండ్ల, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: హలో మాదిగ - ఛలో గౌరిజవోలు కార్యక్రమం ను విజయవంతం చేసినందుకు నరసరావుపేట మండల ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ మీరయ్య మాదిగ కృతజ్ఞతలు తెలిపాడు . చిలకలూరిపేట నియోజకవర్గం నాదెండ్ల మండలంలోని గురజ వోలు గ్రామానికి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సత్య మాదిగ తదితర నాయకులు గ్రామాన్ని సందర్శించి మాదిగలకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇది ప్రజల ప్రభుత్వమా రెడ్ల ప్రభుత్వమా దాడి చేసిన వారిని ఇంత వరకు అరెస్ట్ చెయ్యకుండా ప్రభుత్వం, పోలీస్ వారు కేసు లు మాత్రమే కట్టి దళితుల మీద ప్రేమ ఉన్నట్లు మొసలి కన్నీరు కారుస్తున్నారని అన్నారు. ముద్దాయలను అరెస్ట్ పెట్టకపోతే జిల్లా స్థాయి, రాష్ట్ర స్థాయిలో ఉద్యమాలు చేస్తామని అన్నారు. త్వరలోనే కార్యాచరణ ప్రకటిస్తాం అని మీడియా ద్వారా తెలియచేస్తున్నాము అని అన్నారు. అగ్రకులస్తులైన రెడ్లను ఇంతవరకు అరెస్ట్ చేయకపోవడం దారుణమని రెండు మూడు రోజులలో అగ్రకులస్తులను అరెస్ట్ చేయకపోతే మా జాతీయ అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కూచిపూడి సత్యం మాదిగ, రాష్ట్ర కార్యదర్శి ఏటుకూరి విజయ్ మాదిగ, గుంటూరు జిల్లా సీనియర్ నాయకులు చలివేంద్రం వెంకటేశ్వరరావు, కోట సుబ్బు మాదిగ చిలకలూరిపేట ఎమ్మార్పీఎస్ ఇంచార్జి దావులూరి రవి మాదిగ, నరసరావుపేట మండల ఇంచార్జి చింతిరాల మీరయ్య మాదిగ , అద్దంకి బాబు మాదిగ, ప్రదీప్ మాదిగ, రమేష్ మాదిగ, రాజా మాదిగ , నాయకులు కార్యకర్తలు ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ విద్యార్థి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

## ఇల్లు లేనివారు ఉండకూడదన్నదే జగనన్న ప్రభుత్వం లక్ష్యం

**-వినుకొండ మండలంలో తొలి జగనన్న ఇంటికి శంకుస్థాపన చేసి ఎంపీ లావు, ఎమ్మెల్యే బొల్లా**



వినుకొండ, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో ఇళ్లు లేనివారు ఉండకూడదనే లక్ష్యంతోనే సీఎం జగన్‌మోహన్ రెడ్డి నవరత్నాలు%-- % పేదలందరికీ ఇళ్లు అనే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు వెల్లడించారు. జగనన్న ఇళ్ల నిర్మాణంలో భాగంగా వినుకొండ మండలంలో తొలి ఇంటికి నాగులవరం గ్రామం వద్ద ఎంపీ, ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..సొంతిల్లనేది ప్రతి ఒక్కరి కల, దీనిని సాకారం చేసేందుకు సీఎం జగన్ కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 31లక్షల మందికి అన్ని సదుపాయాలతో సొంతింటి కల నెరవేరబోతుందన్నారు. త్వరగా ఇంటి నిర్మాణం చేసేలా తొలి దశలో 15లక్షలకు పైగా ఇళ్లకు శంకుస్థాపన చేసారని, ఇంటి నిర్మాణం కోసం బడ్జెట్‌లో ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం పట్టాలెక్కించిందన్నారు. ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులకు 90 రోజుల్లో ఇంటి స్థలం మంజూరు చేస్తున్నట్లు వివరించారు. ప్రతి ఒక్కరు ఇంటి నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ఏవైనా అవసరం ఉంటే సంప్రదించాలని ఎంపీ సూచించారు. ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ.. ఇళ్ల నిర్మాణంతో కొత్త ఊళ్లు ఏర్పాటు కాబోతున్నాయన్నారు. అన్ని హంగులతో కాలనీలు సుందరంగా నిర్మాణం జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వినుకొండ మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లిఖార్జునరావు, పార్టీ నేతలు, అధికారులు పాల్గొన్నారు.

## కర్ఫ్యూ సమయంలో బయటకు వస్తే వాహనాలు సీజ్:ఎస్ఐ



వేటపాలెం, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: కరోన కర్ఫ్యూ సమయంలో అనవసరంగా బయటకు వస్తే వాహనాలు సీజ్ చేయడం జరుగుతుందని వేటపాలెం ఎస్ఐ కె కమలాకర్ హెచ్చరించారు. శుక్రవారం గ్రామంలోని గడియార స్థంభం సెంటర్ లో ఆయన కర్ఫ్యూ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పని పాట లేకుండా బయట తిరుగుతున్న పలు వాహనాలను సీజ్ చేశారు. వారికి అపరాధరుసుము విధించారు. జిల్లా ఎస్పి సిద్ధార్ కౌసిల్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. రెండవ దశ కరోన నేపథ్యంలో ప్రజలందరూ ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ కరోన కట్టడికి సహకరించాలన్నారు. కరోనా కట్టడికి ప్రభుత్వం విధించిన కర్ఫ్యూను ప్రతి ఒక్కరూ పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లు మొదలెడితే అకౌంటులో రూ.45వేలు:జిల్లా కలెక్టర్



పొన్నూరు, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: అందరికీ ఇండ్లు పథకం కింద లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపడితే చాలు. వెంటనే బ్యాంకు అకౌంటులో రూ.45 వేలు జమ అవుతాయని జిల్లా కలెక్టర్ వివేక్ దుబే అన్నారు. శుక్రవారం స్థానిక నిడుబ్రోలు టిడ్కో గృహ సముదాయం ప్రక్కన అందరికీ ఇండ్లు లబ్ధిదారులకు ఇంటి నిర్మాణాలకు భూమి పూజ శంఖుస్థాపన లను స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య, జిల్లా కలెక్టర్ ఇతర అధికారులు తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన సభలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ అందరికీ ఇండ్లు లబ్ధిదారులకు మెటీరియల్, అంచెలంచెలుగా డబ్బు ప్రభుత్వమే అందిస్తుందన్నారు. ఒక్కో మహిళ ఈ ఇంటిని పొందడం ద్వారా రూ.10 నుంచి 20 లక్షలు ఆస్తిని సమకూర్చుకోబోతున్నారన్నారు. ఒక ప్రక్క కరోనా పీడనాన్ని ఎదుర్కొంటునే సంక్షేమ పథకాలు అమలుకు అడ్డులేకుండా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఎమ్మెల్యే కిలారి వెంకటరోశయ్య మాట్లాడుతూ ఇండ్ల నిర్మాణం ఒక పండుగ వాతావరణం కావాలన్నారు. లబ్ధిదారులు కలిసి కట్టుగా ముందుకు రావాలని కోరారు. ఇందుకు సంబంధించిన ప్రభుత్వ కార్యాలయాన్ని కూడా లే అవుట్ లోనే ఏర్పాటు చేయ బోతున్నట్టు తెలిపారు. సకల సదుపాయాలు తో ఇక్కడ ఒక పట్టణం రూపొంద బోతోందన్నారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ మయూర్ అశోక్, జాయింట్ కలెక్టర్ పి.ప్రశాంతి,హౌసింగ్ పి.డి వేణుగోపాల్,ట్రెయినీ కలెక్టర్ శుభం,తహశీల్దార్ డి.పద్మనాభుడు, మున్సిపల్ కమిషనర్ పాయసం వెంకటేశ్వరరావు, ఎంపిడిఓ అత్తోట దీప్తి, మార్కెట్ యార్డు ఛైర్మన్ బోనిగల వేణుప్రసాద్, మున్సిపల్ మాజీ ఛైర్మన్ డాక్టర్ ఎన్. రూత్ రాణి,తదితరులు పాల్గొన్నారు.

## గుట్కాను విక్రయించడం చట్ట ప్రకారం నేరం



చందోలు (విట్టలవానిపాలెం), జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: ప్రభుత్వం నిషేధించిన గుట్కాను విక్రయించడం చట్ట ప్రకారం నేరంమని చందోలు ఎస్ఐ శివయ్య హెచ్చరించారు. చందోలు పోలీస్ స్టేషన్ పరిధిలో గతంలో గుట్కాలను విక్రయించిన వ్యాపారస్తులను శుక్రవారం చందోలు పోలీస్ స్టేషన్లో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివయ్య మాట్లాడుతూ నిషేధిత గుట్కాను దుకాణాల్లో అక్రమంగా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. మండల పరిధిలో ఎవరైనా అక్రమంగా నిషేధిత గుట్కాను తరలించిన, విక్రయించిన వారి పై కేసులు నమోదు చేసి చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.

## ఘనంగా హనుమజ్జయంతి



వేటపాలెం,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: మండలంలోని అన్ని రామాలాయాలు, అంజనేయస్వామి ఆలయాలు, విగ్రహాల వద్ద హనుమజ్జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయస్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి నూతన పట్టువస్త్రాలతో అలంకరించి ఆకుపూజ, వడలతో పూజలు నిర్వహించారు. మండలంలోని పందిళ్ళపల్లిలోని రైల్వేస్టేషన్ వద్దనున్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయం నందు, రామన్నపేటలోని కొత్తకాలువ సమీపంలోని శ్రీ ఆంజనేయస్వామికి, బచ్చులవారిపాలెం శివారులోని ఆంజనేయస్వామి, రావూరిపేట, వేటపాలెంలోని శ్రీ చెన్నకేశవస్వామి ఆలయాల్లో, ఆణుమల్లిపేటలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో, రావూరిరోడ్డు కూడలిలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయం, అక్కాయిపాలెంలోని ఆంజనేయస్వామికి, దంతంపేటలోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి ఆలయంలో ఈ సందర్భంగా పూజలు నిర్వహించి భజనల అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ, విగ్రహ కమిటీలు కరోనా నిబంధనలు పాటిస్తూ ఈ కార్యక్రమాలను నిర్వహించారు.

## సంగం లాభాలను స్వాహా చేశారు:ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: దొంగలు ఊళ్ళు పంచుకున్నట్లు చంద్రబాబు అండ్ బ్యాచ్ డెయిరిలను పంచుకున్నారని పొన్నూరు శాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య ఆరోపించారు. గురువారం రాత్రి ఆయన పొన్నూరు లో విలేకరులతో మాట్లాడారు. సంగం డెయిరీ లాభాలను సక్రమంగా పంచి ఉ ఒడుంటే అమూల్ ను తలదన్నెలా తయారయ్యేదన్నారు. సంగంపాలకవర్గంలో ఉన్నవాళ్ళు నిజమైన డైరెక్టర్లు కాదన్నారు. అందరూ నరేంద్ర బినామీలే నన్నారు. సంగం డెయిరిని తిరిగి సహకార సంఘం పరిధిలోకి తీసుకురావాలని మింగేసిన లాభాలను పాడిరైతులకు పంచాలని డిమాండ్ చేశారు. దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నట్లు చంద్రబాబు నాయుడు అండ్ టీమ్ డెయిరీలను పంచుకున్నారని... చంద్రబాబు నుంచి నరేంద్ర వరకు పాడిరైతుల లాభాలను స్వాహా చేశారని మండిపడ్డారు. తెదేపా హయాంలో సహకార సంఘాల పరిధిలో ఉన్న డెయిరిల పరిస్థితి ఏమైందో జగమెరిగిన సత్యమేనన్నారు. హెరిటేజ్ ద్వారా చంద్రబాబు మాదిరి లాభాలను కొట్టేసి గురువును మించిన శిష్యుడు కావాలన్న ఉద్దేశంతో నరేంద్ర సంగం లాభాలను నొక్కేశాడని కిలారి విమర్శించారు. అసలు సహకార సంఘం పరిధిలో ఉన్న సంగం డెయిరిని కంపెనీ యాక్టులోకి తీసుకురావాల్సిన అవసరం ఏమిటని ప్రశ్నించారు. సంగం డెయిరిని కంపెనీ చట్టం లోకి తీసుకురావటం ఆనాడు కొందరు తెదేపా శ్రేణులకు సైతం ఇష్టం లేకపోయినప్పటికీ ముడుపుల పరంపర ద్వారా నరేంద్ర ఆ తంతు పూర్తిచేశాడని, చంద్రబాబు వాటా కింద సంగం నుంచి హెరిటేజ్ కు పాల ప్యాకింగ్ జరుగుతోందని వివరించారు. డెయిరి పాలకవర్గంలో కొనసాగుతున్న డైరెక్టర్లు నిజమైన డైరెక్టర్లు కాదని వారందరూ నరేంద్ర చెప్పుచేతల్లో ఉండే బినామీలని చెప్పారు. సంగం లాభాలను పక్కదోవ పట్టించి పాడిరైతులకు నరేంద్ర పప్పు బెల్లాలు పంపిణీ చేశాడని దుయ్యబట్టారు.

## ఘనంగా హనుమజ్జయంతి ఉత్సవాలు



పొన్నూరు, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: కరాళ నృత్యం చేస్తున్న కరోన మహమ్మారి నుంచి సమస్తమానవాళిని కాపాడి ఆదుకోవయ్యా ఆంజనేయ అంటూ వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య వీరాంజనేయ స్వామివారిని వేడుకున్నారు. శుక్రవారం హనుమజ్జయంతి పర్వదినాన్ని పురస్కరించుకుని పొన్నూరు పట్టణంలోని శ్రీ సహస్రలింగేశ్వర స్వామి - శ్రీ వీరాంజనేయ స్వామి వార్ల దేవస్థాన ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ వీరాంజనేయ స్వామివారిని పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దర్శించుకున్నారు. వేకువజామునుంచే స్వామివారికి నిర్వహించిన పంచామృత అభిషేకం, ప్రత్యేక అలంకరణ, లక్ష తమలపాకుల పూజ వంటి పవిత్ర కార్యక్రమాలలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పాలుపంచుకున్నారు. దేవస్థాన ప్రధాన అర్చకులు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ను వేదమంత్రాలతో ఆశీర్వదించగా, దేవాదాయ అధికారులు దేవస్థాన మర్యాదలను అందజేశారు. నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో విరాజిల్లాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య ఆకాంక్షించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలో కొలువైయున్న శ్రీ మహావీర గరుత్మంత స్వామివారిని, శ్రీ సహస్రలింగేశ్వర స్వామివారిని, శ్రీ కాలభైరవస్వామివారిని, శ్రీ దశావతారస్వామివార్లను, శ్రీ స్వర్ణ వేంకటేశ్వర స్వామివారిని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దర్శించుకున్నారు. శ్రీ వీరాంజనేయ స్వామివారి పూజలతో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి కూడా భక్తులు స్వామివారి ని దర్శించుకున్నారు. మొక్కుబడులు చెల్లించుకున్నారు.

## నిషేధిత గుట్కా ఖైని విక్రయిస్తే చర్యలు



పొన్నూరు, ప్రజా పాలన ప్రతినిది, :నిషేధిత గుట్కా ఖైని విక్రయాలు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పొన్నూరు పట్టణ సిఐ శరత్ బాబు హెచ్చరించారు. శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో పొన్నూరు పట్టణం లో నిషేదిత గుట్కా , ఖైనీ నిషేదిత మత్తు పదార్థాలు సరఫరా చేసేవారిని ,నిల్వ ఉంచేవారిని అమ్మేవారిని పట్టణ స్టేషన్ కి పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. గుట్కా ఖైని వలన ప్రజలకు జరిగే అనర్దాల గురించి వివరించారు. నిషేదిత మత్తుపదార్దాలు అమ్మిన , సరఫరా చేసిన , చట్టపరమైన చర్యలు తీసుకోబడును అని హెచ్చరించినారు

# వ్యాక్సినేషన్ పై సుప్రీం తలంటులు

కంటి మీద కునుకు లేకుండా చేస్తున్న కొవిడ్ 19 రెండవ విజృంభణను ఎదుర్కోడంలో కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విధానంలోని లోపాలను సుప్రీంకోర్టు సూటిగా ఎత్తి చూపించింది. అయితే ఇది మొదటిసారి కాదు. డిజిటల్ అక్షరాస్యత అంతగా లేని దేశంలో ప్రత్యేకంగా కోవిన్ యాప్‌పై ఆధారపడి వ్యాక్సినేషన్ ప్రక్రియ చేపట్టడం సరికాదని పేర్కొంది. ప్రాథమిక హక్కు అయిన సమానత్వంతో పాటు ఆరోగ్య హక్కుపై ఇది తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందని పేర్కొంది. ఇలాంటి విధానాలు సమాజంలోని అట్టడుగు వర్గాలకు వ్యాక్సినేషన్‌కి అడ్డంకిగా మారుతాయని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించింది. పేదలు,అట్టడుగు వర్గాల ప్రజలు తమ స్నేహితుల సాయంతో ఆన్‌లైన్‌లో వ్యాక్సిన్ స్లాట్ బుక్ చేసుకుంటారన్న కేంద్రం వాదనను సుప్రీం తోసిపుచ్చింది. డిజిటల్ పరిజ్ఞానం ఉన్నవారే కోవిన్ యాప్‌లో వ్యాక్సిన్ స్లాట్ బుక్ చేసుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొంది.కోవిన్ యాప్ ద్వారా వ్యాక్సిన్ స్లాట్ బుక్ చేసుకునే అవకాశం అంధులకు లేదని తమ దృష్టికి వచ్చినట్లు సుప్రీం వ్యాఖ్యానించింది. అంధులకు కూడా యాక్సెస్ ఉండేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. 18-44 ఏళ్ల మధ్యలోని అత్యధిక శాతం ప్రజలకు టీకాలు కొని వేయించే బాధ్యతను రాష్ట్రాల మీదికి నెట్టివేయడాన్ని, వ్యాక్సిన్లకు వేర్వేరు ధరలు నిర్ణయించడాన్ని అత్యున్నత న్యాయస్థానం మరోసారి గట్టిగా నిలదీసింది. ఇవే ప్రశ్నలను ఇదే ధర్మాసనం గతంలో రెండు సార్లు కేంద్రంపై ఎక్కుపెట్టింది. అయినా కేంద్ర పాలకుల్లో ఏ మాత్రం కదలిక, మార్పు రాకపోయే సరికి సోమవారం నాడు మరొక్కసారి ఉతికి ఆరేసిందని భావించాలి. బాలల ప్రాణాల మీదకు విరుచుకుపడనున్నదని భావిస్తున్న కొవిడ్ 19 మూడో కెరటాన్ని ఎదుర్కోడానికి ఎటువంటి సన్నాహాలు చేస్తున్నారని కేంద్రాన్ని ధర్మాసనం అడిగింది. 018 నాటి జాతీయ గణాంకాల ప్రకారం దేశంలోని గ్రామీణ ప్రాంతాల్లో కేవలం 4 శాతం ఇళ్లు,పట్టణ ప్రాంతాల్లో కేవలం 23 శాతం ఇళ్లల్లోనే కంప్యూటర్స్ ఉన్నట్లు తెలిపింది. దేశంలో 15-19 ఏళ్ల వయసున్నవారిలో గ్రామీణ ప్రాంతాల్లో 24 శాతం మంది,పట్టణ ప్రాంతాల్లో 56శాతం మందికి మాత్రమే కంప్యూటర్ ఆపరేటింగ్ వచ్చునని తెలిపింది. దేశవ్యాప్తంగా కేవలం 24శాతం ఇళ్లకు మాత్రమే ఇంటర్నెట్ సదుపాయం ఉందని పేర్కొంది. దేశంలో 50 శాతం కన్నా తక్కువ మంది ప్రజలు వైర్ లెస్ డేటా సర్వీసులను ఉపయోగిస్తున్నట్లు తెలిపింది. ఈ గణాంకాలను గమనిస్తే గ్రామీణ ప్రాంతాలకు, పట్టణ ప్రాంతాలకు మధ్య డిజిటల్ యాక్సెస్ విషయంలో స్పష్టమైన తేడా కనిపిస్తోందని సుప్రీం కోర్టు పేర్కొంది. ఈ లోపాలతోనే వ్యాక్సినేషన్ ప్రక్రియ కొనసాగిస్తే గ్రామీణ ప్రాంతాలపై,అట్టడుగు వర్గాలపై తీవ్ర ప్రభావం ఉంటుందని పేర్కొంది. కాబట్టి ఈ లోపాలపై దృష్టి సారించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించింది. పంజాబ్, ఢిల్లీ వంటి రాష్ట్రాలు టీకాల కోసం అంతర్జాతీయ టెండర్లను పిలుస్తున్నాయంటే దేశ పాలనా బాధ్యత వహిస్తున్న కేంద్రం తన కర్తవ్యాన్ని గుర్తించకపోడంగానే భావించ వలసి వస్తుందని అభిప్రాయపడింది. దేశానికి అవసరమయ్యే టీకాలలో సగ భాగాన్ని ఒక్కొక్క డోసు రూ. 150 కే కేంద్రం కొంటున్నప్పుడు, రాష్ట్రాలు రూ. 300 నుంచి రూ. 600 వరకు చెల్లించుకోవలసి రావడం అక్రమమని వ్యాఖ్యానించింది. అంతేకాక రెండు దేశీయ టీకాలైన కొవిషీల్డ్, కొవాగ్జిన్లకు వేర్వేరు ధరలు నిర్ణయించడాన్నీ ప్రశ్నించింది. వ్యాక్సిన్ కంపెనీల మధ్య పోటీని పెంచడానికి, కొత్త కంపెనీలు రంగ ప్రవేశం చేయడానికి దోహదపడడం కోసమే రాష్ట్రాలకు టీకా కొనుగోలు బాధ్యతను అప్పజెప్పినట్టు కేంద్రం చెప్పిన కారణాన్ని తిరస్కరించింది. రాష్ట్రాల బాధ్యతగా వదిలిపెట్టిన 18-44 ఏళ్ల వయసు జనాభాలో బహుజనులు, నిరుపేదలూ, సమాజం అంచుల్లోని ఇతర బలహీన వర్గాలు ఉంటారని వారికి టీకాను కొనుక్కునే స్తోమత కూడా ఉండదని మే 30 వ తేదీన ఇదే ధర్మాసనం కేంద్రం దృష్టికి తీసుకు వచ్చింది. రాజ్యాంగం 21వ అధికరణ హామీ ఇస్తున్న ప్రజల జీవన హక్కును కాపాడాలంటే వ్యాక్సిన్ కంపెనీలతో కేంద్ర ప్రభుత్వమే నేరుగా ధరను మాట్లాడి తానే టీకాను కొని రాష్ట్రాలకు ఇవ్వాలని ధర్మాసనం అప్పుడు స్పష్టంగా సూచించింది. అయితే కేంద్ర ప్రభుత్వం మే 10వ తేదీ నాటి విచారణ సందర్భంగా తాను నిపుణులతో పలు సార్లు చర్చించి సలహాలు తీసుకున్న మీదటనే వ్యాక్సిన్ విధానాన్ని రూపొందించానని, ఈ రంగానికి సంబంధించిన నిపుణత కొరవడిన న్యాయ వ్యవస్థ ఇందులో జోక్యం చేసుకోడం తగదని పేర్కొంటూ ఒక అఫిడవిట్‌ను దాఖలు చేసింది. సోమవారం నాడు సుప్రీం ధర్మాసనం కేంద్ర ప్రభుత్వ విధానంపై ప్రకటించిన తీవ్ర ఆగ్రహాన్ని గమనిస్తే దాని వివరణతో అది బొత్తిగా సంతృప్తి చెందలేదని బోధపడుతున్నది. టీకాలకు ఉత్పన్నమైన కనీవినీ ఎరుగని అత్యవసర డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకొని నిర్బంధ లైసెన్సింగ్ నిబంధనలను అమల్లోకి తేవాలని సుప్రీం ధర్మాసనం చేసిన సూచనను కూడా కేంద్రం ఇంతకు ముందు తిరస్కరించింది. దేశ జనాభాలో కేవలం 3.12 శాతం మందికే ఇంత వరకు టీకా రెండు డోసులు పూర్తి అయ్యాయి. అమెరికాలో 40 శాతం మంది, బ్రెజిల్ లో10 శాతం మంది, రష్యాలో 8.2 శాతం మంది టీకాలు వేయించుకున్నట్టు సమాచారం.

## జన్మదినం సంధర్భంగా నిత్యావసర సరుకుల పంపిణి



వేటపాలెం, జూన్ 4, ప్రజాపాలన ప్రతినిధి: ఏఎంసి వైస్ చైర్మన్ శవనం సుబ్బారెడ్డి కుమార్తె వైష్ణవి తేజ జన్మదిన సంధర్భంగా కరోన బారిన పడిన 20 కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులను దేవాంగ కార్పొరేషన్ చైర్మన్ బీరక సురేంద్ర ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పందిళ్లపల్లి గ్రామంలో కరోన బాధిత కుటుంబాలను అయన కలసి మాట్లాడారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ కరోన విపత్కర సంక్షోభంలో కూడా ప్రజలకు సంక్షేమ పథకాలు అందిసిస్తున్న జగనన్నను ఆదర్శంగా తీసుకొని మా వంతు గా జగనన్న సైన్యంగా కరోన వలన ఇబ్బంది పడిన కుటుంబాలకు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందిస్తున్నామన్నారు. అలాగే ఈ రోజు వేటపాలెం రైల్వే స్టేషన్ పరిధిలో కరణం యుత్ అధ్వర్యంలో పలువురుకి అన్నదాన కార్యక్రమం నిర్వహించామన్నారు. జననేత జగనన్నను ఆదర్శంగా తీసుకుని మవంతుగా ఈ వితరణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని అని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొలుకుల వెంకటేష్, పిట్టు శ్రీనివాసరెడ్డి, బీరక సురేష్, అందే కృష్ణ, సజ్జా చంద్ర,తుపాకుల విజయ్, ఖాదర్, ప్రసాద్, శ్రీను, శ్రీనివాస రెడ్డి వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుట్కా వ్యాపారం చేస్తున్న కౌన్సిలింగ్:బాపట్ల డిఎస్పీ అతిన శ్రీనివాసరావు



బాపట్ల ప్రజాపాలన ప్రతినిధి :బాపట్ల పట్టణంలో ని గుట్కా వ్యాపారం చేస్తున్న వారిని పోలీసు స్టేషన్ కి పిలిచి గుట్కా విక్రయాలు ఆపివేయాలి లేకపోతే కఠినమైన చర్యలు తీసుకొంటామని హెచ్చరించి కౌన్సిలింగ్ ఇచ్చిన బాపట్ల డిఎస్పీ అతిన శ్రీనివాసరావు, పట్టణ సీఐ అశోక్ కుమార్, ఎస్సై మొహమ్మద్ రఫి.

## 355 మందికి వాక్సిన్-9 మందికి పరీక్షలు



వేటపాలెం, జూన్ 4, ప్రజాపాలన ప్రతినిధి, : మండలంలో వివిద వాక్సిన్ కేంద్రాల ద్వారా శుక్రవారం 355 మందికి వాక్సిన్ అంద చేసినట్లు ప్రాదమిక ఆరోగ్య కేంద్రం హెచ్ఇవో పైడిమర్రి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని కొత్త పేట పంచాయితీ సంపత్ నగర్, అక్కాయిపాలెం పంచాయితీలో, స్థానిక జిల్లా పరిషత్ బాలిక కోన్నత పాఠశాలలోని కేంద్రాల ద్వారా వాక్సిన్ అందచేశామన్నారు. అలాగే పి.హెచ్.సి నందు 9 మందికి కరోనా విఆర్డిఎల్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఏ కె. పిచ్చయ్య, ఎఎన్ఎం విజయలక్ష్మి, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుంచి మా స్కూల్ ని కాపాడండి: ఇందిరా కాలనీ వాసులు



వేటపాలెం, జూన్ 4, ప్రజాపాలన ప్రతినిధి: కబ్జాదారుల నుండి మా స్కూల్ ని కాపాడండి అనే ప్లే కార్డులతో శుక్రవారం ఇందిరా కాలనీ వాసులు రావురిపేట మండల ప్రజా పరిషత్ పాఠశాల ఎదురు ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ గోపాలరావు స్కూల్ గా ప్రసిద్ధికెక్కిన ఈ స్కూలు ప్రస్తుతం కబ్జాలతో ఆక్రమించబడి, అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని, ఒకవైపు పందులు, మరొకవైపు పశువులు, పెంట కుప్పల తో నిండి పోయింది. తాగుబోతులకు,పేకాటరాయుళ్లకు నిలయంగా మారిపోయిందన్నారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా ఉండే ఎస్టి సామాజికవర్గానికి చెందిన కుటుంబాలకు ఈ స్కూల్ ను కాపాడుకోవటం సాధ్యం కాని విషయంగా మారిపోయిందన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ%శీ% విద్యను ప్రతిష్టాత్మకంగా తీసుకొని పాఠశాలల అభివృద్ధి కోసం వేల కోట్ల రూపాయలు నిధులు ఖర్చు చేసి అభివృద్ధి పథంలో నడిపిస్తూ ఉంటే ఇందిరా నగర్ స్కూల్ మాత్రం అందుకు భిన్నంగా దయనీయమైన దుస్థితిలో ఉందన్నారు.

# రానున్న మేడిన్ ఇండియా వ్యాక్సిన్లు

న్యూఢిల్లీ, జూన్ 4, :కరోనాపై పోరులో విజయం సాధించడానికి ప్రపంచం ముందున్న ఏకైక మార్గం వ్యాక్సిన్. అందుకే అన్ని దేశాలూ ఈ వ్యాక్సిన్లపైనే దృష్టి సారించాయి. భారత ప్రభుత్వం కూడా ఈ ఏడాది చివరిలోపే దేశంలో 18 ఏళ్లు నిండిన అందరికీ వ్యాక్సిన్లు ఇస్తామని ప్రకటించింది. ఇందులో భాగంగా గురువారమే హైదరాబాద్‌కు చెందిన బయోలాజికల్-ఈ లిమిటెడ్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇదొక్కటే కాదు.. త్వరలోనే మరిన్ని ఇండియన్ మేడ్ వ్యాక్సిన్లు మార్కెట్లోకి రానున్నాయి. అవేంటో ఒకసారి
చూద్దాం... జైడస్ కాడిలా.. 5 కోట్ల డోసులు

అహ్మదాబాద్‌కు చెందిన ఫార్మా కంపెనీ జైడస్ కాడిలా నుంచి జైకొవ్-డీ అనే కొవిడ్ వ్యాక్సిన్ వస్తోంది. ఈ ఏడాది చివరిలోపు 5 కోట్ల డోసుల వ్యాక్సిన్‌ను ఉత్పత్తి చేయనున్నట్లు ఆ సంస్థ ప్రకటించింది. అంతేకాదు 5 నుంచి 12 ఏళ్ల మధ్య ఉన్న పిల్లలపై కూడా ఈ సంస్థ తన వ్యాక్సిన్ ట్రయల్స్ నిర్వహించనున్నట్లు చెప్పింది.

జెన్నోవా.. 6 కోట్ల డోసులు

పుణెకు చెందిన జెన్నోవా బయోఫార్మాసూటికల్స్ కంపెనీ కూడా హెచ్‌జీసీ019 పేరుతో కొవిడ్ వ్యాక్సిన్లు తయారు చేస్తోంది. ఈ సంస్థ 6 కోట్ల డోసులు ఇవ్వనుంది. ఇండియాలో తొలి ఎంఆర్ఎన్ఏ వ్యాక్సిన్‌పై ఈ సంస్థ పని చేస్తోంది. ప్రస్తుతం తొలి దశ ట్రయల్స్‌లో ఉంది. రెండు నెలల్లో ఇది పూర్తి కానుంది. ఆ తర్వాత రెండో దశ ట్రయల్స్ ప్రారంభమవుతాయి.

భారత్ బయోటెక్ నాసల్ వ్యాక్సిన్

ఇక ఇప్పటికే కొవాగ్జిన్ టీకా తయారు చేస్తున్న హైదరాబాద్‌కే చెందిన భారత్ బయోటెక్ నుంచి ముక్కు ద్వారా వేసే వ్యాక్సిన్ కూడా వస్తోంది. డిసెంబర్‌లోగా ఇలాంటి 10 కోట్ల వ్యాక్సిన్ డోసులు రానున్నట్లు గత నెలలో కేంద్ర ఆరోగ్య శాఖ కూడా వెల్లడించింది. ఇది కూడా ప్రస్తుతం తొలి దశ ట్రయల్స్‌లో ఉంది. ఈ వ్యాక్సిన్ పేరు బీబీవీ154.

నొవావ్యాక్స్.. 20 కోట్ల డోసులు అమెరికాకు చెందిన నొవావ్యాక్స్ కంపెనీ టీకాను ఇండియాలో సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా తయారు చేయనుంది. ఈ మధ్యే అమెరికా ముడిసరుకులపై నిషేధం ఎత్తేయడంతో ఈ వ్యాక్సిన్ తయారీకి లైన్ క్లియరైంది. ఈ ఏడాది సెప్టెంబర్‌లో ఈ వ్యాక్సిన్ ప్రపంచ మార్కెట్‌లోకి రానుంది. డిసెంబర్‌లోగా సీరం 20 కోట్ల వ్యాక్సిన్ డోసులు ఇవ్వనుంది.

వీటికి తోడు ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న కొవిషీల్డ్, కొవాగ్జిన్ డోసులు కూడా భారీగా వస్తాయని ప్రభుత్వం భావిస్తోంది. డిసెంబర్‌లోగా 75 కోట్ల కొవిషీల్డ్, 55 కోట్ల కొవాగ్జిన్ డోసులు రానున్నట్లు అంచనా వేసింది. ఇక రష్యాకు చెందిన స్పుత్నిక్ వి వ్యాక్సిన్లు 15.6 కోట్ల డోసుల మేర అందుబాటులోకి రానున్నాయి.

ఫైజర్, మోడర్నా సంప్రదింపులు

భారత్ లో స్థానికంగా వ్యాక్సిన్ తయారీ చేపట్టేలా ఫైజర్, మోడెర్నా, జాన్సన్ వంటి విదేశీ వ్యాక్సిన్ తయారీ సంస్థలతో సంప్రదింపులు జరుపుతున్నామని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధి అరిందం బాగ్చి గురువారం పేర్కొన్నారు. భారత్ లో సత్వరమే స్పుత్నిక్ వీ వ్యాక్సిన్ల సరఫరాలు చేపట్టేలా తాము సహకరించామని చెప్పారు.మహమ్మారి విసిరిన సవాల్ ను ఎదుర్కొనేందుకు అంతర్జాతీయ స్థాయి వ్యాక్సిన్ సేకరణ కసరత్తులో భారత్ భాగస్వామ్యం అవుతోందని విదేశాంగ కార్యదర్శి హర్ష్ వీ ష్రింగ్లా పేర్కొన్నారు. జీ7, జీ20, క్వాడ్, బ్రిక్స్, ఐక్యరాజ్యసమితి, డబ్ల్యూహెచ్‌ఓలతో చర్చలు జరుపుతున్నామని చెప్పారు. ఇక వ్యాక్సిన్ కొరత నేపథ్యంలో విదేశీ వ్యాక్సిన్ కంపెనీలకు చట్టపరమైన రక్షణ కల్పించేందుకు హోంమంత్రిత్వ శాఖ సంసిద్ధత వ్యక్తం చేసింది.

## నిషేధిత గుట్కా విక్రయ పాత నేరస్తులకు కౌన్సెలింగ్ ఇచ్చిన డీఎస్పీ శ్రీనివాసరావు




రేపల్లె, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: రేపల్లె పట్టణం పోలీస్ స్టేషన్లో లో డి.ఎస్.పి శ్రీనివాసరావు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు... ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుట్కా మరియు ఇతర నిషేధిత %శీ-ఝఎఎశీ జూతీశీఎబష్ం% ప్యాకెట్లు అమ్మినట్లు గాని , ఇసుక మరియు రేషన్ బియ్యం అక్రమ రవాణా చేసిన వారు ఎవరైన ఉంటే వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అదేవిధంగా వారిమీద షీట్స్ కూడా ఓపెన్ చేస్తాము అని %ఙఝ్రా% శ్రీనివాసరావు తెలియజేశారు .. అలాగే పట్టణంలో గాని పట్టణ పరిధిలో ఎవరైనా నిషేధిత గుట్కా ప్యాకెట్లు విక్రయించినట్లు అయితే, రేషన్ బియ్యం మరియు ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్లు తెలిస్తే పోలీసువారికి సమాచారం ఇవ్వవలసినదిగా ప్రజలను కోరారు.. అదే విధంగా రేపల్లె పోలీస్ స్టేషన్ పరిధి లో గతంలో గుట్కాలు అమ్మిన వ్యాపారస్తులను పోలీస్ స్టేషన్ కి పిలిపించి ప్రభుత్వం వారు నిషేడించబడినటువంటి గుట్కాలు అమ్మిన యెడల మీ పై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి పంపించటం అయ్యినది... ఈ కార్యక్రమంలో టౌన్ %జ×% సూర్యనారాయణ,రూరల్ %జ×% శ్రీనివాసరావు, %ూ×% చాణిక్య,%ూ×% ఫిరోజ్ మరియు సిబంది పాల్గోన్నారు.

## రాష్ట్రంలో దళిత సమస్యలు పరిష్కరించాలని,కోవిడ్ లో ఉపాధి కోల్పోయిన దళిత కుటుంబాలకు నెలకు 7500రూ ఇవ్వాలి -టి. కృష్ణమోహన్




రేపల్లె, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: రాష్ట్రంలో దళిత సమస్యలు పరిష్కరించాలని,కోవిడ్ లో ఉపాధి కోల్పోయిన దళిత కుటుంబాలకు నెలకు 7500రూ ఇవ్వాలని కోరుతూ కేవీపీఎస్ ఆధ్వర్యంలో రేపల్లె అంబేద్కర్ భవన్ వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన. (కులవివక్ష వ్యతిరేక పోరాటం సంఘం)కెవిపిఎస్ గుంటూరు జిల్లా కార్యదర్శి టి. కృష్ణమోహన్ మాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా మహమ్మారి వైరస్ వల్ల ఇబ్బందులు పడుతున్న దళితులకు కేరళ ప్రభుత్వం తరహాలో నిత్యావసర వస్తువులు ఇవ్వాలి,కరోనాలో ఇబ్బందులు పడుతున్న దళితులకు అన్ని ప్రభుత్వ,ప్రైవేటు ఆసుపత్రిలో ఉచితంగా వైద్యం అందించాలి. వ్యాక్సిన్,ఆక్సిజన్ అందరికీ ఉచితంగా అందించాలి.కరోనా విపత్తు వల్ల ఉపాధి కోల్పోయిన దళితులకు నెలకి 7500/ రూపాయలు ఇవ్వాలి. రాష్ట్రంలో దళితులపై కులవివక్ష,దాడులు జరుగుతున్నాయి.వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని,దుర్మార్గమైన దాడులకు పాల్పడిన వారిపై ఎస్సీఎస్టీ ఆత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలి ఎస్సీఎస్టీ సబ్ ప్లాన్ నిధులు కేటాయించాలి,సక్రమంగా ఖర్చు చెయ్యాలని,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు జగన్ మోహన్ రెడ్డి గారు అధికారంలోకి వచ్చిన తర్వాత తొలగించిన రాజ్యాంగం కల్పించిన 16రకాల సంక్షేమ పథకాలను పునరుద్ధరించాలిని డిమాండ్ చేశారు.ఈ నిరసన కార్యక్రమంలో కెవీపీఎస్ రేపల్లె డివిజన్ సహాయ కార్యదర్శి సీ.హెచ్. మణిలాల్,సభ్యులు టి.శ్యామ్,కె.వెంకటేశ్వరరావు, శశి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో ట్రాన్స్పోర్ట్ ఆఫీసులపై ఆకస్మిక తనిఖీలు పట్టణ సీఐ సూర్యనారాయణ




రేపల్లె,జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి: రేపల్లె పట్టణం లో పట్టణ సీఐ సూర్య నారాయణ పోలీస్ స్టేషన్ యొక్క సిబ్బంది సహాయంతో రేపల్లె లోని అన్ని ట్రాన్స్పోర్ట్ ఆఫీసులపై ఆకస్మిక తనఖీలు చేసినారు. ట్రాన్స్పోర్ట్ కార్యాలయాలలో ఏమైనా నిషేధిత వస్తువుల సరఫరాలు జరుగుతున్నాయేమో అని తనఖీలు చేయగా ఎక్కడ ఎలాంటి అసాంఘీక కార్యకలాపాలు పట్టుబడలేదు. అనంతరం ట్రాన్స్పోర్ట్ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బందికి వాటిగురించి వివరించి ఎలాంటి నిషేదిత వస్తువుల సరఫరా గాని, అసాంఘీక కార్యకలాపాలకు గాని పాల్పడిన యడల వారిపై చట్ట పరమైన చర్యలు చర్యలు తీసుకుంటామని పట్టణ సీఐ హెచ్చరించారు.

## గుట్కా వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు.. టూ టౌన్ సి.ఐ క్రిష్ణయ్య



నరసరావుపేట, జూన్ 04, ప్రజాపాలన ప్రతినిధి:జిల్లా రురల్ యెస్.పి ఆదేశాల మేరకు డి.యెస్.పి సూచనల మేరకు శుక్రవారం నరసరావుపేట లో గుట్కా వ్యాపారస్తులకు కౌన్సిలింగ్ ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా టూ టౌన్ సి.ఐ క్రిష్ణయ్య, యెస్. ఐ రబ్బాని ఖాన్ మాట్లాడుతూపట్టణ పరిధిలో ఎవరైనా గుట్కా అమ్మకాలు చేపడితే కఠిన చర్యలు తప్పవు ఎవరైనా గుట్కా అమ్మకాలు చేస్తునట్లు సమాచారం ఉంటే ప్రజలు పోలీస్ వారికి తెలియ చేయండని అన్నారు.సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాంమని, గుట్కా రవాణా చేసిన ,అమ్మిన కేసులు కేస్ నమోదు చేస్తామని తెలిపారు.

# ‘పుష్ప’ యాక్టర్ సెన్సేషనల్ డెసిషన్..!



%మలయాళం స్టార్ యాక్టర్ ఫాహద్ ఫాజిల్.. అంటే టాలీవుడ్ ప్రేక్షకులకు పెద్దగా పరిచయం లేదనే చెప్పాలి. త్వరలోనే తెలుగుతో పాటు పాన్ ఇండియా ప్రేక్షకులకు పరిచయం కాబోతున్నాడు. నిజానికి ఫాహద్ తెలుగు తప్ప మిగతా దక్షిణాది భాషలు తమిళ కన్నడ భాషల్లో చాలా ఫేమస్. ఎందుకంటే ఆ భాషల్లో చేసిన సినిమాలే అంతటి గుర్తింపు తీసుకొచ్చాయి. అలాగే అద్భుతమైన తన టాలెంట్ తో ఇప్పుడు పాన్ ఇండియా సినిమాలలో కూడా అవకాశాలు అందుకుంటున్నాడు. ప్రస్తుతం ఫాహద్ తన కెరీర్లో మొదటిసారి పాన్ ఇండియా మూవీలో కనిపించనున్నాడు. ఆ సినిమానే పుష్ప. పుష్పలో ఫాహద్ ఆల్రెడీ ఓ ఇంపార్టెంట్ రోల్ చేస్తున్న సంగతి తెలిసిందే. కాకపోతే ఈ సినిమాలో నెగటివ్ టచ్ ఉన్న రోల్ అని తెలుస్తుంది.అంటే స్టైలిష్ స్టార్ అల్లు అర్జున్ తో ఢీకొనే క్యారెక్టర్ తో ఫాహద్ తెలుగు ఇండస్ట్రీకి పరిచయం కాబోతున్నాడట. ఇప్పటివరకు ఫాజిల్ నటన గురించి మలయాళం తమిళం ప్రేక్షకులకే తెలుసు. పుష్ప తర్వాత ఫాహద్ నటన గురించి తెలుగుతో పాటు ఇతర భాషల వారు కూడా చూడనున్నారు. అలాగే పుష్ప రిలీజ్ అయ్యాక ఫాహద్ కు తెలుగులో బిగ్గెస్ట్ ఫ్యాన్ బేస్ ఏర్పడే అవకాశం ఉంది. స్టార్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో తన క్యారెక్టర్ ఎలా ఉండబోతుందో స్పందించాడు ఫాహద్. ఆయన మాట్లాడుతూ.. పుష్ప సినిమాలో తన క్యారెక్టర్ చాలా ఫ్రెష్ గా.. తను ఇంతవరకు చేయని డిఫరెంట్ రోల్ ఇది’ అని చెప్పి ఆసక్తి పెంచేసాడు.తాజాగా ఈ సినిమాలో ఫాహద్ క్యారెక్టర్ డబ్బింగ్ గురించి ఇండస్ట్రీలో వార్తలు వైరల్ అవుతున్నాయి. ఏంటంటే.. ఇటీవలే ఫాహద్ – సాయిపల్లవి నటించిన ‘అనుకోని అతిథి’ మూవీ తెలుగులో డబ్బింగ్ వెర్షన్ రిలీజ్ అయింది. అయితే ఆ సినిమాలో ఫాహద్ క్యారెక్టర్ కు తెలుగు హీరో తరుణ్ డబ్బింగ్ చెప్పాడు. అయితే ఇప్పుడు తెరకెక్కుతున్న పుష్పలో కూడా ఫాహద్ క్యారెక్టర్ కు తరుణ్ డబ్బింగ్ చెప్పనున్నట్లు పుకార్లు వెల్లువెత్తాయి. కానీ తాజా సమాచారం ప్రకారం.. ఆ వార్తల్లో నిజం లేదని.. ఫాహద్ స్వయంగా తెలుగు డబ్బింగ్ చెప్పుకునేందుకు సన్నద్ధం అవుతున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. అందుకోసం ఫాహద్ ఆల్రెడీ తెలుగు భాషను ప్రస్తుతం ఇంట్లోనే ఉంటూ నేర్చుకుంటున్నట్లు.. అందులోను చిత్తూరు యాస కాబట్టి బాగా కష్టపడుతున్నాడని టాక్. మొత్తానికి ఈ హీరో తన వాయిస్ తెలుగు ప్రేక్షకులకు వినిపించాలని డిసైడ్ అయినట్లు తెలుస్తుంది. చూడాలి మరి యాక్టింగ్ అండ్ వాయిస్ తో ఎలా ఇంప్రెస్స్ చేస్తాడో!

## బయోపిక్ పుకార్లతో నాకేం సంబంధం లేదు



టీం ఇండియా కు చెందిన పలువురు క్రికెటర్ లకు సంబంధించిన బయోపిక్స్ ఇప్పటికే ప్రేక్షకుల ముందుకు వచ్చాయి. వాటిల్లో పలు సక్సెస్ అయ్యాయి. కేవలం క్రికెటర్ ల బయోపిక్ లు మాత్రమే కాకుండా పలు భాషలకు చెందిన ప్రముఖుల బయోపిక్ లు కూడా వచ్చి మెప్పించాయి. ఇక బయోపిక్ లకు సంబంధించిన సందడి వాతావరణం కంటిన్యూ అవుతూనే ఉంది. ప్రస్తుతం కొన్ని బయోపిక్ లు చర్చల దశలో ఉంటే మరి కొన్ని మాత్రం విడుదలకు సిద్దంగా ఉన్నాయి. ఈ సమయంలోనే టీమ్ ఇండియా క్రికెటర్ అశ్విన్ బయోపిక్ వార్తలు వస్తున్నాయి.తమిళ మీడియాలో టీమ్ ఇండియా స్టార్ క్రికెటర్ అశ్విన్ బయోపిక్ కు ఏర్పాట్లు జరుగుతున్నాయి.. అందుకు సంబంధించిన వర్క్ జరుగుతున్నట్లుగా పేర్కొన్నారు. అశ్విన్ పాత్రను తమిళ స్టార్ అశోక్ సెల్వన్ పోషించబోతున్నట్లుగా కూడా ప్రచారం జరిగింది. తమిళ మీడియాలో వస్తున్న ఆ వార్తలపై మొదట అశోక్ సెల్వన్ స్పందించాడు. మీడియాలో వస్తున్న పుకార్లకు తనకు సంబంధం లేదు అన్నట్లుగా కామెంట్స్ పెట్టి అశ్విన్ ను ట్విట్టర్ లో ట్యాగ్ చేశాడు.అశోక్ ట్వీట్ కు స్పందించిన అశ్విన్.. మొదట సీఎస్కే పార్ట్ స్క్రిప్ట్ సరి చేసి ఆ తర్వాత మన కలయిక గురంచి చర్చిద్దాం. అంతా ఒప్పుకున్న తర్వాత అప్పుడు మనం ఇద్దరం స్టెప్ వేద్దాం బ్రదర్ అంటూ ట్వీట్ చేశాడు. అశ్విన్ చాలా సమయస్ఫూర్తితో ఈ వ్యవహారంలో స్పందించాడు. బయోపిక్ చేయడం లేదు అని చెప్పకుండా ఇప్పుడు చేయడం లేదు అంటూ క్లారిటీ ఇచ్చేశాడు.

## ఆ హీరో విషయంలో బడా నిర్మాత ముందే జాగ్రత్తపడుతున్నాడా..??




కొన్ని సాంగ్ల చిత్రపరిశ్రమలో రిలీజ్ అయిన నటువంటి సినిమాలు వెంటనే ఎంతవరకు వసూల్ చేయగలుగుతుంది అనేది అంచనా వేయలేము. కానీ ఎంతవరకు వసూల్ చేస్తే హిట్ అవుతుంది అనేది మాత్రం అంచనా వేస్తుంటారు. అయితే కొన్నిసార్లు సినిమా ట్రైలర్ అదిరిపోయినా సినిమాలో ఏదైనా లోటు కనిపిస్తే మాత్రం వసూళ్లు రాబట్టడం కష్టమే. అలాగని ట్రైలర్ బాలేకపోతే సినిమాలు ఆడవనే రూల్ కూడా లేదు. సినిమా రిలీజ్ అయ్యాక పాజిటివ్ టాక్ వస్తే మాత్రం ఎవరు ఆపలేరు. అలాంటి సినిమాలకు జనాలు వద్దన్నా పరిగెత్తుకుంటూ వస్తారు.విడుదలైన ప్రారంభంలో ఎంత జోరు చూపించినా తర్వాత మెల్లగా కలెక్షన్స్ తగ్గుముఖం పట్టే అవకాశం అన్ని సినిమాలకు ఉంటుంది. కానీ కొన్ని సినిమాలు ట్రైలర్ తో బజ్ క్రియేట్ చేసినా స్టార్స్ తో ప్రమోషన్స్ చేయించినా సినిమాలో కంటెంట్ కరెక్ట్ గా లేకపోతే ఆ సినిమాను ఎవరు హిట్ చేయించలేరు. టాలీవుడ్ మేటి సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి తనయుడు శ్రీసింహా కథానాయకుడుగా ‘తెల్లవారితే గురువారం’ అనే సినిమా ఇటీవలే విడుదలైన విషయం తెలిసిందే. మొదటి ప్రయత్నంగా డార్క్ కామెడీ థ్రిల్లర్ ‘మత్తువదలరా’ అనే సినిమాతో హీరోగా అరంగేట్రం చేసిన శ్రీసింహా రెండో సినిమాగా ‘తెల్లవారితే గురువారం’ చేసాడు.మొదటి సినిమాతోనే మంచి ఇంప్రెషన్ తెచ్చుకున్న శ్రీసింహా రెండో ప్రయత్నంగా రొమాంటిక్ లవ్ స్టోరీతో వచ్చాడు. కానీ సినిమాలో ఏదో లోపించడం కారణంగా సినిమా ఫ్లాప్ అయింది. అయితే ప్రస్తుతం శ్రీసింహా మూడో సినిమా గురించి ఇండస్ట్రీ వర్గాలలో టాక్ నడుస్తుంది. ఏంటంటే.. ఈ హీరో తదుపరి సినిమాను సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్ లో చేయనున్నట్లు తెలుస్తుంది. ఇటీవలే తెల్లవారితే గురువారం సినిమా ఫ్లాప్ అవ్వడంతో నిర్మాత సురేష్ బాబు తమ సినిమా విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నాడని టాక్. అందుకే ఈసారి తమ నిర్మాణంలో ఫ్లాప్ అనే మాట రాకూడదని స్క్రిప్ట్ విషయంలో మార్పులు సూచించి.. బడ్జెట్ విషయంలో కూడా ఓ ప్రణాళిక రెడీ చేస్తున్నట్లు సమాచారం. మరి ఇది ఎంతవరకు నిజమో తెలియాలంటే కొంతకాలం వెయిట్ చేయాల్సిందే.

# కాస్త తేడా కొట్టిన సామ్ తమిళ కెరీర్ ఖతం




సౌత్ స్టార్ హీరోయిన్ సమంత ఫస్ట్ వెబ్ సిరీస్ ది ఫ్యామిలీ మ్యాన్ 2 స్ట్రీమింగ్ ప్రారంభం అయ్యింది. ఈ వెబ్ సిరీస్ లో సమంత రాజీ పాత్రలో కనిపిస్తుంది. ట్రైలర్ లో చూపించినదాని ప్రకారం ఈ వెబ్ సిరీస్ లో ఆమె ఒక ఉగ్రవాదిగా కనిపించింది. ఆమె లుక్ మరియు ఆమె లాంగ్వేజ్ వెబ్ సిరీస్ పై అంచనాలు పెంచాయి. అదే సమయంలో తమిళ సినీ వర్గాల వారితో పాటు అంతా కూడా ఆ విషయమై అగ్గి మీద గుగ్గిలం అన్నట్లుగా మండి పడుతున్నారు. ది ఫ్యామిలీ మ్యాన్ సీజన్ 2 లో సమంత పాత్రను పూర్తిగా తొలగించాల్సిందే అన్నట్లుగా తమిళ వర్గాల వారు డిమాండ్ చేశారు.తమిళంలో ఈ వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ కు కాస్త సమయం పట్టేలా ఉంది. వివాదం మరీ ముదిరే అవకాశం ఉన్న కారణంగా ప్రాంతీయ భాషల్లో స్ట్రీమింగ్ ను కాస్త ఆలస్యం చేస్తున్నారు. దానికి తోడు అన్ని ఎపిసోడ్ లు ఒకే సారి కాకుండా విడుతల వారిగా స్ట్రీమింగ్ చేస్తున్నారు. కనుక తమిళులు కాస్త సైలెంట్ గానే ఉంటారు అనే టాక్ వినిపిస్తుంది. ఒక వేళ సమంత పాత్ర మరీ తమిళులకు వ్యతిరేకంగా ఉంటే మాత్రం ఖచ్చితంగా ఆమె పై వారి కోపం ఉంటుందని ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు.వెబ్ సిరీస్ లో సమంత పాత్ర పై దర్శకులు పదే పదే స్పష్టత ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారు. అయినా కూడా కొందరు మాత్రం వెబ్ సిరీస్ పై కోపంతోనే ఉన్నారు. వెబ్ సిరీస్ స్ట్రీమింగ్ అయిన తర్వాత అందులో సమంత పాత్ర తేడా కొడితే ఖచ్చితంగా తమిళులు ఒప్పుకునే పరిస్థితి లేదు. ఆమెను తమిళ సినీ ఇండస్ట్రీ నుండి బహిష్కరించాల్సిందే అంటూ డిమాండ్ చేస్తారు. వీటన్నింటిని సమంత ఎలా ఎదుర్కొంటుందో చూడాలి.

# జక్కన్న శిష్యుడి ‘ఆకాశవాణి’ విడుదల వాయిదా..!




రాజమౌళి శిష్యుడు అశ్విన్ గంగరాజు దర్శకత్వంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం “ఆకాశవాణి”. విలక్షణ నటుడు సముద్రఖని – వినయ్ వర్మ – తేజ కాకుమాను – ప్రశాంత్ ఈ సినిమాలో కీలక పాత్రలు పోషించారు. ఏయూ అండ్ ఐ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ఎ.పద్మనాభరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు – టీజర్ – ‘మన కోన’ పాట మంచి రెస్పాన్స్ తెచ్చుకున్నాయి. ఈ చిత్రాన్ని జూన్ 4న విడుదల చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే కరోనా పరిస్థితుల వల్ల విడుదల చేయలేకపోయారు. ఈ విషయాన్ని ప్రస్తావిస్తూ ‘ఆకాశవాణి’ చిత్ర బృందం ఓ ప్రకటన ఇచ్చింది.“సాదారణ పరిస్థితులు ఉండుంటే ఈరోజు ‘ఆకాశవాణి’ సినిమాని చూసి మనందరం సెలబ్రేట్ చేసుకునే వాళ్ళం. ఈ టెస్టింగ్ టైంలో అందరు ఇంట్లో ఉంటూ సేఫ్ గా ఉండటం ముఖ్యం. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమా విడుదల వాయిదా వేస్తున్నాం. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీకి సంబంధించిన అప్డేట్ ప్రకటించబడుతుంది” అని మేకర్స్ పేర్కొన్నారు. కాగా విభిన్నమైన కథాంశంతో రాబోతున్న ఈ చిత్రానికి ప్రముఖ రచయిత సాయిమాధవ్ బుర్రా సంభాషణలు రాస్తున్నారు. కాల భైరవ సంగీతం సమకూరుస్తున్నారు. సురేశ్ రగుతు సినిమాటోగ్రఫీ అందించగా.. శ్రీకర్ ప్రసాద్ ఎడిటింగ్ వర్క్ చేస్తున్నారు.

# పెళ్లి నేపథ్యంలో కాజల్ ఇంట్రెస్టింగ్ మూవీ




2007లో లక్ష్మి కళ్యాణం చిత్రంతో టాలీవుడ్ లో అడుగుపెట్టింది చందమామ కాజల్. చందమామ– మగధీర లాంటి బ్లాక్ బస్టర్ చిత్రాల్లో నటించాక స్టార్ హీరోయిన్ గా వెనుదిరిగి చూడాల్సిన పని లేకుండా రెండు దశాబ్దాల కెరీర్ బండిని సునాయాసంగా నడిపించేసింది. ఈ జర్నీలో కాజల్ తమిళం హిందీలోనూ సత్తా చాటే ప్రయత్నం చేసింది.తెలుగు తమిళంలో అగ్ర హీరోల సరసన నటిస్తూ ఇప్పటికీ కెరీర్ పరంగా ఫుల్ బిజీగా ఉంది. మెగాస్టార్ చిరంజీవి సరసన ఆచార్యలో నటిస్తున్న కాజల్ భారతీయుడు 2లోనూ కథానాయిక. నాగార్జున– ప్రవీణ్ సత్తారు చిత్రంలోనూ కాజల్ నాయిక. ఇతర చిత్రాలతోనూ కెరీర్ పరంగా బిజీగా ఉంది.తాజాగా చందమామ మరో క్రేజీ ప్రాజెక్ట్ కి సంతకం చేశారు. తథాగతట సింఘ దర్శకత్వంలో %--%ఉమ%--% అనే చిత్రంలో లీడ్ పాత్రను పోషిస్తోంది. ఇది పెళ్లి నేపథ్యంలో ఫ్యామిలీ డ్రామా కథాంశంతో తెరకెక్కనుంది. పూర్వీకులకు చెందిన పాత కాలం ఇంట్లో పెళ్లి ఏర్పాట్లు జరుగుతుండగా ఒక అపరిచితురాలైన ఉమా రాకతో ఇంట్లో ఎలాంటి ట్విస్టు బయటపడింది? అన్నది తెరపై చూడాల్సిందే.అవిషేక్ ఘోష్ (అవ్మా మీడియా) %ఁ% మంత్రరాజ్ పాలివాల్ (మిరాజ్ గ్రూప్) ఈ చిత్రానికి నిర్మాతలు. అన్ని కోవిడ్ –19 ప్రోటోకాల్ లను పరిగణనలోకి తీసుకొని 2021 సెకండాఫ్ లో ఒకే సుదీర్ఘ షెడ్యూల్ లో ఈ సినిమాని పూర్తి చేస్తారట. ఇతర తారాగణం వివరాలు త్వరలో వెల్లడి కానున్నారు.తాజాగా కాజల్ ట్విట్టర్ లో స్పెషల్ ఫోటోషూట్ ని షేర్ చేయగా అది వైరల్ గా మారింది. ఇది తన ఫిట్నెస్ సెషన్స్ నుంచి షేర్ చేసిన ఫోటో. కాజల్ బ్లూ స్పోర్ట్ డ్రెస్ లో ఎంతో అందంగా ఫిట్ గా కనిపిస్తోంది.




## హరిహర వీరమల్లు గురించి ఇస్మార్ట్ గర్ల్ వ్యాఖ్యలు

ఇస్మార్ట్ శంకర్ సినిమాతో హీరోయిన్ గా మొదటి సక్సెస్ ను దక్కించుకున్న ముద్దుగుమ్మ నిధి అగర్వాల్ ప్రస్తుతం పవన్ కళ్యాణ్ కు జోడీగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. ఇన్ని రోజులు ఆ సినిమా విషయమై అధికారికంగా స్పందించేందుకు నో చెప్పిన నిధి అగర్వాల్ ఎట్టకేలకు స్పందించింది. తన జీవితంలోనే గొప్ప అవకాశం అంటూ ఆకాశానికి ఎత్తేసింది.పవన్ కళ్యాణ్ వంటి గొప్ప స్టార్ తో హరి హర వీరమల్లు సినిమాలో నటించడం అదృష్టంగా భావిస్తున్నాను. ఇప్పటి వరకు నా కెరీర్ లో వచ్చిన ఆఫర్లలో ఇదే బిగ్గెస్ట్ ఆఫర్ గా చెప్పుకొచ్చింది. ఈ ఆఫర్ లైఫ్ టైమ్ గొప్ప అచీవ్ మెంట్ గా తాను భావిస్తున్నట్లుగా పేర్కొంది. పవన్ కళ్యాణ్ తో షూటింగ్ లో జాయిన్ అయ్యేందుకు వెయిట్ చేస్తున్నట్లుగా ఇస్మార్ట్ బ్యూటీ నిధి అగర్వాల్ తన ఆనందాన్ని వ్యక్తం చేసింది.హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఇప్పటికే 50 శాతం పూర్తి అయినట్లుగా నిర్మాత ఏఎం రత్నం ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. సినిమా చిత్రీకరణ కోసం యూనిట్ సభ్యులు అంతా కూడా ఎదురు చూస్తున్నారని.. కాస్త పరిస్థితులు అనుకూలించిన వెంటనే షూటింగ్ ను మొదలు పెట్టబోతున్నట్లుగా చెప్పుకొచ్చాడు. వచ్చే ఏడాది సంక్రాంతికి సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తామని చెబుతున్నారు.



Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printing at :SEHASAI PRINTERS, D. 3-88, CHANRA TEATRE, GOSALA MAIN ROAD PENAMALURU MANDAL, DIST KRISHNA , ANDHRAPRADESH.,Published at H.No. 5+-61-3,Rajendra Nagar,Seetham peta, Visakha patnam-16,Andhrapradesh,India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com